RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY — తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 85 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | గురువారం, సెప్టెంబర్, 18, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 85 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Thursday, September,18, 2025 | PAGES : 8 RS : 4 /- |




## కనురెప్పపాటులో పాక్‌ను మన సైనికులు
# మోకాళ్లపై కూర్చోబెట్టారు
### అణు బెదిరింపులకు బెదిరేదే లేదు : ప్రధాని మోదీ

భోపాల్: ఆపరేషన్ సింధూర్ సమయంలో కనురెప్ప పాటులోనే పాకిస్థాన్‌ను మన సైనికులు మోకాళ్లపై కూర్చోబెటారని ప్రధాని మోదీ అన్నారు. మధ్యప్రదేశ్ లోని ధార్ జిల్లాలో జరిగిన పీఎం మిత్ర పార్క్ శంకుస్థా పన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. తన ప్రసంగంలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులకు మరో సారి వార్నింగ్ ఇచ్చారు. మన సైనికులు ఇచ్చిన జవాబు కు.. పాకిస్థాన్ ఉగ్రవాదులు వెక్కివెక్కి ఏడుస్తూ తమ దీన అవస్థను చెప్పుకుంటున్నారని మోదీ అన్నారు.రెండు రోజుల క్రితమే జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థ కమా ండర్ ఒకరు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్‌లో మసూద్ అజార్ కుటుంబం ఛిన్నాభిన్నమైనట్లు పేర్కొన్న వీడియో వైరల్ అయ్యింది.ఆ వీడియోను ఉద్దేశి ప్రధాని మోదీ తన ప్రసంగంలో ఉగ్రవాదులు ఏడ్చేస్తున్నారని తెలిపారు. ఇది నవ భారతం అని, అణు బెదిరింపులకు భయపడేది లేదని, ఉగ్రవాదుల ఇండ్లల్లోకి చొరబడి జ వాబు ఇస్తామని మోదీ అన్నారు. మదర్ ఇండియా భ ద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంద న్నారు. మన అక్కాచెల్లెళ్లు, కూతుళ్ల సింధూరాన్ని పాక్ ఉగ్రవాదులు తుడిచేశారని, దానికి బదులుగా ఆపరేషన్ సింధూర్ చేపట్టి, పాక్‌లో ఉన్న ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసినట్లు మోదీ చెప్పారు. కనురెప్ప పాటులోనే మన సైనికులు పాకిస్థాన్ లొంగిపోయేలా చేసినట్లు తెలిపారు. మధ్యప్రదేశ్‌లో జరిగిన కార్యక్రమంలో మహిళల ఆరోగ్యం గురించి స్వస్త్ నారీ శశక్త్ పరివార్, రాష్ట్రీయ్ పోషన్ మా కార్యక్రమాలను మోదీ స్టార్ట్ చేశారు. ప్రధానమంత్రి మోదీపుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ప్రధానికి శు భాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. సినీరాజకీయ ప్రము ఖులు ప్రధానికి బర్త్‌డే విషెస్ చెబుతున్నారు. ప్రపంచ నాయకులు కూడా మోదీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాజాగా ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమిన్ నెతన్యాహూ సైతం మోదీని స్పెషల్‌గా విష్



చేశారు. ఈ మేరకు ఓవీడియో సందేశాన్నివిడుదల చేశా రు. 'మైడియర్ గుడ్‌ఫ్రెండ్ నరేంద్ర.. హ్యాపీ బర్త్‌డే. మీరు మీ జీవితంలో భారత్ కోసం ఎంతో చేశారు.

## తెలంగాణ విమోచన వేడుకలు..
# అమరవీరులకు రాజ్‌నాథ్ నివాళులు

**హైదరాబాద్,సెప్టెంబర్,17, తెలంగాణ దిశ :** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం తెలం గాణలోని సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహిం చింది. ఈ కార్యక్రమానికి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సైనిక అమరవీరుల స్తూపానికి ఆయన నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ని వాళులర్పించారు. ఇదేసందర్భంలో కేంద్ర బలగాల గౌరవ వందనాన్ని కూడా రాజ్‌నాథ్ స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, గజేంద్ర సింగ్ షెకావత్, బండి సంజయ్ కుమార్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ పాల్గొన్నారు.

ఈ రోజు మూడు ముఖ్యమైన పండుగలు జరుపుకుంటున్న శుభదినమన్నారు. మోచన దినోత్సవం, విశ్వకర్మ జయంతి, ప్రధాని మోదీ జన్మదినం జరుపుకుంటున్నామన్నారు.

నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఎంతో మంది పోరాడి ప్రాణాలు అర్పించారని, తెలంగాణలో ఎన్నో జ లియన్ వాలా బాగ్‌లు జరిగాయన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఈ ప్రాంతానికి విముక్తి కల్పించడంతోనే మనం భారత్ లో ఏకమయ్యామన్నారు.

# నాటి త్యాగ ఫలితమే నేటి తెలంగాణ అభివృద్ధికి నాంది



## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో మంత్రి ఉత్తమ్

**రంగారెడ్డి,సెప్టెంబర్,17, తెలంగాణ దిశ :** తెలంగాణ గడ్డ మీద ఎంతోమంది చేసిన అస మాన త్యాగాల ఫలితంగానే స్వేచ్ఛ, స్వాతంత్ర్యం సిద్ధించాయని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆ నాటి త్యాగాల మూలంగానే నేటి తెలంగాణ అభివృద్ధికి నాంది పలికిందని పేర్కొన్నారు. కొం గర కలాన్‌లోని రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం తెల ంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను అట్ట హాసంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫ రాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

అంత కుముందు పోలీసుల నుంచి గౌరవ వం దనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సెప్టెంబర్ 17 ప్రాముఖ్య తతో పాటు జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చేపడు తున్న కార్యక్రమాలపై ఆయన సుదీర్ఘంగా ప్రసంగిం చారు. స్వతంత్ర ఉద్యమం తో పాటు నిజాం వ్యతిరేక ఉద్యమంలో రంగారెడ్డి జిల్లా కీలక పాత్ర పోషించిందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరంలోనే అన్ని ఉద్యమాలు ఊపిరి పోసుకోగా..

నగరాన్ని ఆనుకుని ఉన్న రంగారెడ్డి జిల్లాలో కొ ండా వెంకట రంగారెడ్డి, మర్రి చెన్నారెడ్డి, కాటం లక్ష్మీనారాయణ, గంగారం వంటి అనేకమ ంది ప్ర ముఖులు ఉద్యమాల్లో కీలక పాత్ర పోషిం చారని కొనియాడారు. మలిదశ ఉద్యమంలోనూ విద్యా ర్థులు, ఉద్యోగ సంఘాలు చురుకుగా పాల్గొన్నారని అన్నారు. ఈ ఉద్యమంలో అమరుల త్యాగం వెలకట్టలేనిదన్నారు.

## విద్యావిధానంలో ప్రక్షాళన
# జరిగి తీరాల్సిందే

**హైదరాబాద్,సెప్టెంబర్ 17, తెలంగాణ దిశ :** : తెలంగాణలో పేద, మధ్యతరగతి పిల్లలకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించే విధంగా విద్యా విధానంలో సమూల మార్పులు, ప్రక్షాళన జరిగి తీరాల్సిందేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యా విధానంలో స మూలమార్పులు తీసుకురావడమే తన ధ్యేయమ ని తెలిపారు. నూతన విద్యా విధానం రూపకల్ప నపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహి ంచారు.క్షేత్ర స్థాయి పరిస్థితులు, అధ్యయనం, భవిష్యత్ అవసరాలకు తగినట్లు రూపొందించే తెలంగాణ విద్యా విధానం భారతదేశ విద్యా విధానానికి దిక్సూచిలాఉండాలని అన్నారు. ప్రస్తుత విద్యా విధానంలో భాషఉన్న వారి దగ్గర జ్ఞానం లేదని... జ్ఞానం ఉన్న చోట భాష లేదని.. రెండు ఉన్న చోట నైపుణ్యాలు లేవని.. కానీ ఈ మూడింటి కలబోతగా విద్య ఉండాలని సీ ఎం పేర్కొన్నారు. తెలంగాణ విద్యా విధానం నివేదిక రూపకల్పనపై తెలంగాణ సెక్రటేరియ ట్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగా ణలో విద్యా రంగాన్ని సమూల ప్రక్షాళన చేయాలని తాము నిర్ణయించుకున్నట్లు సీఎం తెలిపారు. గతంలో పేదరిక నిర్మూలనకు ప్రభు త్వాలు భూముల పంపకం...విద్యా రంగం ప్రా ధాన్యతను గుర్తించినం దునే ప్రథమ ప్రధానమం త్రి జవహర్ లాల్ నెహ్రూ దేశంలో విశ్వ విద్యాల యాలు,ఐఐటీలు వంటి ఉన్నత విద్యా సంస్థలను స్థాపించారని గుర్తు చేశారు.



## నూతన విద్యావిధానం రూపకల్పనపై అధికారులతో సీయం రేవంత్ సమీక్ష

# మహిళా ఆరోగ్యం.. పేదల సంక్షేమానికి పెద్దపీట




## "స్వస్త్ నారీ - స్వశక్త్ పరివార్ అభియాన్"
## కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

**తిరుమలాయపాలెం,సెప్టెంబర్ 17, తెలంగాణ దిశ :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం తిరుమలాయపాలెం మండలం లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన తి రుమలాయపాలెం గ్రామంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో "స్వస్త్ నారీ-స్వశక్త్ పరివార్ అభి యాన్" కార్యక్రమాన్ని ప్రారంభించి, అనం తరం అదే ఆవరణలో 21 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదా రులకు చెక్కులు పంపిణీ చేశారు. తద నంతరం రూ. 1.50 కోట్ల అంచనా వ్యయం తో తిరుమలాయపాలెం నుండి ములకలపల్లి బ్రిడ్జి వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థా పన చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రెవెన్యూ,ఇతర శాఖల అధికారులు, కాం గ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులే టి మాట్లాడుతూ...ప్రధానమంత్రి నరేంద్ర మోదీకిజన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "ఆడ బిడ్డకు అన్ని విధాలా అండదండ లుగా నిలుస్తూ తెలంగాణ ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోం ది. మహిళల ఆరోగ్య రక్షణకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది" అని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లో కూడా విద్యా, వైద్య రంగాలకు ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేసిం దని, పూర్వ ప్రభుత్వాలు ఈ రంగాలను విస్మరిం చడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నా రని విమర్శించారు. పేదలకు వైద్యం ఎక్కడా ఇబ్బం ది లేకుండా డాక్టర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలనిఆయన సూచించారు.

# అమరుల త్యాగ ఫలితంతోనే నెరవేరిన స్వరాష్ట్ర సాధన ఆకాంక్ష

**సూర్యాపేట,సెప్టెంబర్,17, తెలంగాణ దిశ :** అమరుల త్యాగాల ఫలితమే స్వరాష్ట్ర ఆకాంక్ష నెరవేరిందని రాష్ట్ర ఐ టి, ఎలక్ట్రానిక్స్ కమ్యూ నికేషన్, పరిశ్రమలు అండ్ వాణిజ్యం శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బా బు అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో శాసన సభ వ్యవహా రాల శాఖమాత్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొ న్నారు. ముందుగా మంత్రి జాతీయ పతాకా విష్కరణగావించి, పోలీస్ లచే గౌరవ వందనం స్వీకరించి జాతీయ గీతాలాపన, రాష్ట్రీయ గీతాలాపన చేశారు. అనంతరం ప్రజలనుద్దేశిం చి ఆయన మాట్లాడారు.. తెలంగాణ ప్రజాపాల న దినోత్సవ ము జరుపుకుంటున్న శుభ సందర్భంగా రాచరిక వ్యవస్థ నుండి ప్రజాస్వా మ్యవ్యవస్థ ఆవిర్భావం కోసం, అమరులైన తెలం గాణ సాయుధ రైతాంగ పోరాట యోధుల కు, స్వాతంత్ర్య సమరయోధులకు, తెలంగాణ అమ రవీ రులకు జోహార్లు ఘటిస్తూ సెప్టెంబర్ 17 తెలంగాణచరిత్రలో కీలకమైన రోజు అని తెలం గాణ ప్రాంతం భారత్ యూనియన్లో విలీనమై నేటికి 77 సంవత్సరాలు పూర్తి చేసుకొని 78వ సంవత్సరంలోకి అడుగి డుతున్న శుభసందర్భం గాఈ దేశం మన అందరిది అనే భావన ప్రతీ ఒక్కరిలో ఉండాలని కలలు కన్న మహాత్మా గాంధీ ఆశయం, ప్రజల సుదీర్ఘ పోరాటంతో స్వతంత్ర భారతదేశంఏర్పాటయిం దని దేశమం తా 1947ఆగస్టు 15న స్వాతంత్ర్య సంబరాల్లో మునిగిపోతే బ్రిటన్ పార్లమెం టు ఆమోదించిన ఇండిపెండెన్స్ యాక్టు కారణంగా హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్యా నికై ఇంకా పోరాడాల్సి వచ్చిందన్నారు.




## హైదరాబాద్‌లో భారీ వర్షం..
# స్తంభించిన ట్రాఫిక్



**హైదరాబాద్,సెప్టెంబర్ 17, తెలంగాణ దిశ :** నగరంలో పలు చోట్ల భారీ వర్షం దంచికొట్టింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, ఫిల్మ్‌నగర్, టోలీచౌకీ, గచ్చిబౌలి, మియాపూర్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, మల్లాపూర్, హఫీజ్‌పేట్, సరూర్‌నగర్, కార్వాన్, చాంద్రాయణగుట్ట, సైదాబాద్, బండ్లగూడలో వర్షం కురుస్తోంది. రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ స్తంభించింది. విజయవాడలో కూడా వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. భారీ వర్షం కురుస్తోంది. పశ్చిమమధ్య,అనుకుని ఎత్తులో ద్రోణి కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో రానున్న రెండు రోజులు రాయలసీమలో ఒకటి, రెండు చోట్ల పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉ ందన్నారు. ఉరుములతో కూడిన వర్షాలు పడేటప్పుడు చెట్ల క్రింద నిలబడరాదని సూచించారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన

### - డిప్యూటీ సీఎం భట్టి



**ఖమ్మం,,సెప్టెంబర్ 17, తెలంగాణ దిశ :** ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల న్నింటినీ అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అమలు చేయడం ప్రారంభించడం జరిగిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

తెలంగాణ గ్రీన్ ఎనర్జీ పాలసీని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని దీనిలో భాగంగా 2030 నాటికి1 లక్ష 98 వేల కోట్ల పెట్టుబడితో 20వేల మెగావాట్ల పునర్వి నియోగశక్తి ఉ త్పత్తి ద్వారా1,14,000 మందికి ఉపాధిఅవకాశాలను కల్పిం చడంకోసం ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు.

# స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్

## - లో భాగంగా జిల్లాలో 121 ప్రత్యేక వైద్య శిబిరాలు : డాక్టర్ ఉమాగౌరి



**మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 17, (తెలంగాణ దిశ)** :స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా జిల్లాలో 121 ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఉమాగౌరి తెలిపారు. మహిళల ఆరోగ్యం %-% శక్తివంతమైన కుటుంబాలు అనే లక్ష్యంతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నుంచి అక్టోబర్ 2 వరకు మహిళలు చిన్నారుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారత ప్రధానమంత్రి చేతుల మీదుగా దేశ స్థాయిలో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిధిలోని అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆమె ప్రారంభించారు. అల్వాల్ పిహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని డాక్టర్ సుప్రియ, డాక్టర్ అనెగ్, డాక్టర్ శైలజ తదితరులు సమన్వయం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమా గౌరీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 121 ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా రోజుకు 11 శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఏరియా హాస్పిటల్ (1), కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (3), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (12), అర్బన్ హెల్త్ సెంటర్లు (28) లలో వైద్య శిబిరాలు నిర్వహిస్తామని వివరించారు. ముఖ్యంగా ఈ శిబిరాలలో గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లల ఆరోగ్య పరీక్షలతో పాటు అవసరమైన మందుల పంపిణీ కౌన్సిలింగ్ ఇస్తామని తెలిపారు. అదే విధంగా ప్రసూతి, గైనకాలజీ, చిన్నపిల్లల, నేత్ర, దంత, చర్మ, ఈఎన్?టి, సైకియాట్రీ నిపుణుల వైద్య సేవలు అందిస్తామన్నారు. దీంతో పాటు బీపీ, షుగర్, క్యాన్సర్, టిబి, హిమోగ్లోబిన్ సమస్యలపై పరీక్షలు, సలహాలు అందజేస్తామన్నారు. అవసరమైతే పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేస్తామని వివరించారు. రక్తహీనత నివారణ, పోషకాహారంపై అవగాహన కల్పిస్తామన్నారు. బలహీనంగా ఉన్న పిల్లలకు ప్రత్యేక



చికిత్స, మార్గనిర్దేశం, కిశోర బాలికలకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు దీంతో పాటు మానసిక ఆరోగ్య నిపుణులచే ప్రత్యేక కౌన్సిలింగ్ ఇప్పిస్తామన్నారు. ప్రజలందరూ ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంలో డిసిహెచ్ఎస్ సునీత, జిజిహెచ్ సూపరిండెంట్ రాధ, అల్వాల్ మున్సిపల్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి జిల్లా ప్రోగ్రాం అధికారులు, స్పెషలిస్ట్ వైద్యులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.



## బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు



**ఏఎస్ రావునగర్, సెప్టెంబర్ 17, (తెలంగాణ దిశ)** :భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఏఎస్ రావు నగర్ లో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. బిజెపి ఏఎస్ రావునగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు కె. రమేష్ యాదవ్ మాట్లాడుతూ 17 సెప్టెంబర్ 1948 సంవత్సరం తెలంగాణ ప్రజలకు తెలంగాణ విమోచన లభించిందన్నారు. అప్పటి కేంద్ర హెూం శాఖ మంత్రి స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థతతో భారతదేశంలో తెలంగాణను విలీనం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎంతో మంది తెలంగాణ పౌరులు బలయ్యారని, వారి త్యాగ ఫలితంగానే స్వాతంత్రాన్ని పొందామని అన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు రొయ్యల చిత్తారి ముదిరాజ్, రామ్ సాగర్, కిషోర్ చారి, రామసాని ప్రభాకర్ రెడ్డి, కనుకుల రజినీకాంత్ రెడ్డి, ఏనుగు సీతారామరెడ్డి, ఏనుగు మంజుల, కాంతాలా పాపిరెడ్డి, బద్దం సుధాకర్ రెడ్డి, శంకర్, పద్మ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాప్రా తహసిల్దార్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**కాప్రా, సెప్టెంబర్ 17, (తెలంగాణ దిశ)** :ప్రజాపాలన దినోత్సవ వేడుకలను బుధవారం కాప్రా తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సుచరిత జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ మాట్లాడుతూ నిరంకుశ నిజాం ప్రభుత్వ కబంధ హస్తాల నుండి విముక్తి పొంది భారత ప్రభుత్వంలో భాగమై స్వేచ్ఛ పొందిన సందర్భంగా ప్రజాపాలన దినోత్సవం నిర్వహించుకుంటున్నామని తెలిపారు. భూస్వామ్య, జాగిర్దార్,దొరలదురహంకార పాలనకు నిజాం రాజు రజాకార్ సైన్య మరణకాండకు వ్యతిరేకంగా అప్పటి జాతీయ కాంగ్రెస్ పాలనలో స్వతంత్ర భారతహెూమ్ మంత్రి సర్దార్‌వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో చేపట్టి నిజాం రాజ్యాన్ని భారత్ లో విలీనం చేసి తెలంగాణ ప్రజలను విముక్తి ప్రసాదించిరని గుర్తుచేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, చిన్నారులు ప్రత్యేక వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## - దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ వెంకటరెడ్డి

**దమ్మాయిగూడ, సెప్టెంబర్ 17, (తెలంగాణ దిశ)** :స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పక్షం రోజుల పాటు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ వెంకటరెడ్డి కోరారు. బుధవారం కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖతో పాటు మహిళా, పిల్లల అభివృద్ధి మంత్రిత్వ శాఖ నేతృత్వంలో మహిళలు, పిల్లల కోసం సమగ్ర ఆరోగ్య సేవలను అందించేందుకు ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందన్నారు. ముఖ్యంగా మహిళలకు మెరుగైన వైద్యసేవలే లక్ష్యంగా స్వస్థ్ నారీ అభియాన్ - ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించి కుటుంబాలను స్వశక్తిగా బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు. మహిళలకు ఆరోగ్యంపై అవగాహన పెంచడం, పోషకాహార ఆవశ్యకత గురించి ఈ శిబిరాలలో వివరిస్తారని తెలిపారు. కుటుంబాలను స్వశక్తిగా బలపేతంచేయడం కోసం, తల్లీబిడ్డల ఆరోగ్యం ప్రధాన లక్ష్యంగా వైద్య బృందాలు సేవలను అందిస్తాయని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ముఖ్యంగా కమ్యూనికేట్ కాని వ్యాధులు, పోషణ, తల్లి ఆరోగ్యం, వ్యవస్థీకృత ఆరోగ్య శిబిరాల ద్వారా మహిళల మానసిక శ్రేయస్సుపై దృష్టి పెడతారని తెలిపారు. ఈ శిబిరాలలో గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లల ఆరోగ్య పరీక్షలతో పాటు అవసరమైన మందుల పంపిణీ కౌన్సిలింగ్ ఇచ్చేందుకు వైద్య ఆరోగ్యశాఖ అన్ని ఏర్పాటు చేసిందన్నారు. అదే విధంగా ప్రసూతి, గైనకాలజీ, చిన్నపిల్లల, నేత్ర, దంత, చర్మ, ఈఎన్?టి, సైకియాట్రీ నిపుణుల వైద్య సేవలను అందిస్తారని తెలిపారు. దీంతో పాటు బీపీ, షుగర్, క్యాన్సర్, టిబి, హిమోగ్లోబిన్ సమస్యలపై పరీక్షలు,



సలహాలు ఇస్తారని వివరించారు. అవసరమైతే పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేస్తారని, రక్తహీనత నివారణ, పోషకాహారంపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. బలహీనంగా ఉన్న పిల్లలకు ప్రత్యేక చికిత్స, మార్గనిర్దేశం, కిశోర బాలికలకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని వివరించారు. దీంతో పాటు మానసిక ఆరోగ్య నిపుణులచే ప్రత్యేక కౌన్సిలింగ్ సదుపాయాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మహిళలకు సామూహిక శ్రీ మంతాలు

## - చిన్నారులకు అక్షరాభ్యాసాలు, అన్నప్రాసన

## - దుండిగల్ లో పోషణ మాసోత్సవాలు



**మేడ్చల్ కలెక్టరేట్ సెప్టెంబర్ 17, (తెలంగాణా దిశ)**జాతీయ పోషణ మాసోత్సవాలలో భాగంగా బుధవారం దుండిగల్ లో సాముహిక శ్రీ మంతాలు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాధిక గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బుధవారం నుంచి అక్టోబర్ 16వ తేదీ వరకు 8వ జాతీయ పోషణ మాసోత్సవాల సందర్భంగా జిల్లాలో గర్భిణీలు, బాలింతలు 0-6 సంవత్సరాలలోపు పోషణ గల పిల్లలు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం అంగన్ వాడి టీచర్లు, హెల్పర్లకు అంగన్ వాడి సెంటర్ పరిధిలో న్యూట్రి గార్డెన్ కు సంబంధించిన విత్తనాలను పంపిణీ చేశారు. అదే విధంగా టీచర్లు, హెల్పర్లకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అంగన్ వాడి పోషక ఆహారాన్ని ప్రతి లబ్ధిదారునికి సక్రమంగా అందించి వారి ఆరోగ్య పరిరక్షణ కోసం కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా పిల్లలు తల్లులు అందరూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. మానసికంగా, శారీరకంగా మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాన్ని




సంరక్షించుకోగలరని అన్నారు. ఈ సందర్భంగా 8వ జాతీయ పోషణ మాస పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి శారద, జడ్పీ సీఈఓ కాంతమ్మ, డిఆర్ డివిపిడి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న 793 అంగన్ వాడిలలో ప్రతి రోజు చెయ్యవలసిన కార్యక్రమాల వివరాలను అందజేశారు. సామాజిక వేడుకలలో భాగంగా మహిళా సంఘాల సభ్యులతో పాటు అంగన్ వాడి పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించి రక్తహీనత గల పిల్లలను మహిళలను గుర్తించడంతో పాటు వారికి సరైన అవగాహన కల్పించాలని సూచించారు.




# ఉద్యమ ఆకాంక్షలకు గౌరవిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

## - ఎల్బీ స్టేడియంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

## - జాతీయ జెండా ఎగరవేసిన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి





**హైదరాబాద్, సెప్టెంబర్ 17, (తెలంగాణ దిశ)** :తెలంగాణ క్రీడ ప్రాధికార సంస్థ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ శివసేనారెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ దేశం మొత్తం అందరికీ 1947 ఆగస్టు 15 నాడు స్వాతంత్రం లభిస్తే నిజాం పాలనలో ఉన్న మనకు 13 నెలల తర్వాత 1948 సెప్టెంబర్ 17న నాడు విముక్తి లభించిందని అన్నారు. ప్రపంచంలో అత్యంత ధనవంతుడైన నిజాం పాలనకు వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం ఈ ప్రాంత విముక్తి కోసం మట్టి మనుషులు, గ్రామీణ ప్రాంత ప్రజలు, రైతులు చేసిన పోరాట ఫలితంగా తెలంగాణ గడ్డకు విముక్తి లభించిందని అన్నారు. నాడు నిజాం పాలనలో ఉన్న ప్రాంతాలన్నీ కర్ణాటక, మహారాష్ట్రలో అనేక ప్రాంతాల్లో ఆ ప్రభుత్వాలు అధికారికంగా జాతీయ జెండా ఎగురవేసి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని అన్నారు. మన రాష్ట్రంలో ఉమ్మడి రాష్ట్రంలో కానీ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన పది సంవత్సరాల్లో కానీ అధికారికంగా జాతీయ జెండా ఎగరవేయలేదని అన్నారు. ఎంతో మంది ఉద్యమకారులు అడిగిన కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజా పాలన ఉద్యమకారుల ఆకాంక్షలను గుర్తించి సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అన్ని కార్యాలయాల్లో అధికారికంగా ప్రజాపాలన దినోత్సవం పేరిట వేడుకలు జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవి మాట్లాడుతూ క్రీడాకారులందరికీ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు కోచులు, సిబ్బంది, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# అసెంబ్లీ శ్రద్ధాంజలి పత్రం బండారి రాజిరెడ్డి కుటుంబ సభ్యులకు అందజేత


**ఉప్పల్, సెప్టెంబర్ 17, (తెలంగాణ దిశ)** :ఇటీవల మరణించిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి మృతి పట్ల అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సంతాప తీర్మానం కాపీని బుధవారం ఉప్పల్ తహసిల్దార్ వాణిరెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేసారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఉప్పల్ శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు బండారి రాజిరెడ్డి ఈ రాష్ట్ర ప్రజలకు అందించిన నిరుపమాన సేవలను స్మరిస్తూ, 2025 ఆగస్టు 31వ తేదీన తెలంగాణ శాసన సభ ఘనంగా నివాళులు అర్పించిన విషయం విధితమే. మాజీ సభ్యులు బండారి రాజిరెడ్డి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. ఈ సంతాప తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించి బండారి రాజిరెడ్డి



మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించినట్లు లేక లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో పాటు రాజారెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# అపురూప కాలనీలో రూ. 13 లక్షలతో యూజీడి ప్రారంభం





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17, (తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ అపురూప కాలనీ ప్రధాన రహదారిలో డ్రైనేజీని బుధవారం కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇంచార్జీ కొలన్ హన్మంతరెడ్డి ప్రారంభించారు. ప్రధాన రహదారిలో డ్రైనేజీ పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసి సమస్యను విన్నవించారు. దీంతో స్పందించిన ఆయన జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక నిధుల ద్వారా రూ. 13 లక్షలు మంజూరు చేయించారు. డివిజన్ అధ్యక్షులు సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ హరి కిరణ్ పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రైనేజీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు హనుమంత్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు తిప్పారెడ్డి, కార్యదర్శి రమణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరణ్, చందు, వీరేశ్ గుప్తా, డివిజన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, కోశాధి కారి భాస్కర్ రెడ్డి, కాలనీ సొసైటీ సభ్యులు గణేషన్, సీతారాంరెడ్డి, అంజిరెడ్డి, ఆకుల కృష్ణ, దయాకర్ రెడ్డి, రాజు చారి, సురేందర్ రెడ్డి, ఇన్నయ్య రెడ్డి, ఆదినారాయణ, మోహన్ రావు, రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు యాసిన్ గఫార్, మహిళ అధ్యక్షురాలు తులసి, శైలజ, నాగ శిరోమణి, ప్రసన్న, యూత్ నాయకులు శ్యామ్, జానీ, హరి, వాసు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ధర్మస్థలలో ధర్మం లేదా?

ధర్మస్థల. ఇదొక కర్ణాటక తిరుమల. కొండల్లో వెలసిన ఈ మంజునాథ స్వామి ఆలయానికి విశేషమైన చరిత్ర. అలాంటి చారిత్రక ఆధ్యాత్మిక కేంద్రంలో వరుస హత్యలు. అందునా మహిళలు, యువతులు, మైనర్ బాలికలున్నారా? ఒక సఫాయి కార్మికుడు చెబుతున్న సాక్ష్యం ద్వారా అసలేం జరుగుతోంది? ఈ మొత్తం ఉదంతం ద్వారా వెలుగులోకి వస్తోన్న కఠిన వాస్తవాలేంటి? 1995- 2014 మధ్య కాలంలో.. తాను తన చేతుల మీదుగా కొన్ని వందలాది శవాలను నేత్రావతీ పరిసర ప్రాంతాల్లో ఖననం చేశానని అంటాడు. ఈ పక్కనే ఉన్న అడవుల్లో కొన్ని మృతదేహాలను దహనం కూడా చేశాననీ చెప్పుకొచ్చాడు. మరి కొన్ని మృతదేహాలను తాను నదిలో పాడేశానని అనడం విన్న పోలీసులకు మొదట అర్థం కాలేదు. బెళ్తంగడి న్యాయస్థానంలో కూడా వాంగ్మూలం ఇచ్చాడు. దీంతో ఒక్కసారిగా ఈ వార్త రాష్ట్ర వ్యాప్త సంచలనంగా మారింది. సీఎంని కలిసిన సుప్రీం రిటైర్డ్ జడ్జ్. ఇతడిచ్చిన వాంగ్మూలంతో ఒక యూట్యూబర్ వీడియో రూపొందించడంతో.. అది అర మిలియన్ వ్యూస్ పోయింది. దీనిపైనా కేసు బుక్ అయ్యింది. ఆ సరికే అది జనబాహుళ్యంలోకి విస్తృతంగా వెళ్లడంతో.. ఈ కేసు, దాని వివరాలు తీవ్ర ప్రకంపనలు నమోదు చేయడం మొదలైంది. అదెలాగంటే సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి గోపాల గౌడ సీఎం సిద్ధరామయ్యను కలసి.. ఈ కేసు దర్యాప్తు ముమ్మరం చేయాలని కోరారు. ఇందులో మహిళలు, యువతులు, మైనర్ బాలికలు సైతం ఉండటం గుర్తించిన కర్ణాటక మహిళా కమిషన్ సైతం ప్రభుత్వాన్ని దర్యాప్తు పై ఒత్తిడి చేసింది. ఆలయ ధర్మకర్తలు జైన్లు, శివుడికి వైష్ణవ పూజలు జరిగే ధర్మస్థల. ఈ మాజీ సఫాయి కార్మికుడు చెప్పినదంతా ఎలా నమ్మాలి? కొన్నేళ్ల తరబడి ఎంతో నిష్కాగరిష్టతలతో తులతూగుతున్న ఆలయ ప్రాంతానికి ఇంతటి అప్రదిష్ట మూటగట్టడమా? దానికి తోడు ఈ ఆలయ ప్రాంతం పేరే దర్మస్థల. ఇక్కడ ధర్మ దేవత ధర్మాన్ని నాలుగు పాదాలా నడిపిస్తుందని అంటారు. ఇదొక ఆధ్యాత్మిక త్రివేణీ సంగమం. ఆంధ్రకు వెంకటేశ్వరస్వామి వారు ఎలాగో కర్ణాటకలో మంజునాథ స్వామి వారు అలాగ. ఇక్కడ వంశపారంపర్య ధర్మకర్తగా ఎంపీ వీరేంద్ర హెగ్డే ఉన్నారు. ఈయన ఇక్కడ దాదాపు ఒక సమాంతర న్యాయ వ్యవస్థను నడుపుతారు. ఈ ఆలయం ద్వారా చుట్టుపక్కల ప్రాంతాల్లో విద్య, వైద్య సేవలు విశేషంగా అందుతాయి. కుటుంబ- వ్యాపార- ఇతర సమస్యలేవైనా వస్తే ఈ ప్రాంతానికే తలపెద్దగా భావించే హెగ్డే దగ్గరకొచ్చి తమ సమస్యలు పరిష్కరించుకుంటారు. ఎన్నో జంటలకు ఎంపీ వీరేంద్ర హెగ్డే ఇచ్చే తాళిబొట్టుతో పెళ్లిళ్లు జరుగుతుంటాయి. ఇక్కడ ధర్మం నాలుగు పాదాలా నడుస్తుందనడానికి ఎన్నెన్నో ఉదాహరణలు. అలాంటి ధర్మస్థల లో వందలాది హత్యలు జరిగాయని తెలియడంతో ప్రపంచమంతా షాకైంది. కంప్లయింట్ చేసిన తల్లిని బెదిరించి పంపిన పోలీసులు. ఇంతకీ ఇతడు చెప్పేదేంటని చూస్తే తన చేజేతులా.. ఎన్నో శవాలకు ఖననం, దహనం నిర్వహించానని అంటాడాయన. అంతే కాదు తనకు ఇష్టం లేకపోయినా ఎందరో మహిళలు, యువతులు, మైనర్ల మృతదేహాలను ఖననం చేశానని చెప్పుకొచ్చారు. 2010లో తానిలాగే ఒక స్కూల్ డ్రెస్ వేసుకున్న మైనర్ బాలిక మృతదేహాన్ని ఖననం చేశానని అంటాడీ మాజీ పారిశుధ్య కార్మికుడు. అంతే కాదు 2003లో అనన్య భట్ అనే ఒక ఎంబీబీఎస్ స్టూడెంట్ తన స్నేహితులతో కలసి ధర్మస్థలకు వచ్చి.. ఆపై కనిపించకుండా పోయింది. ఆ సమయంలో మృతురాలి తల్లి ఫిర్యాదు చేయగా పోలీసులు ఆమెను బెదిరించి పంపారని అంటారు. ఇక 2012లో సౌజన్య అనే మరో యువతి హత్యాచారం కేసు పై కూడా కొంత కాలంగా వివాదం చెలరేగుతోంది. తనకు ప్రాణ హాని ఉందంటోన్న మాజీ పారిశుధ్య కార్మికుడు. ఇంతకీ ఈ సఫాయి కార్మికుడు ఇక్కడి నుంచి ఎందుకెళ్లాడు? ఆ వివరాలేంటని చూస్తే.. 2014లో తన కుటుంబానికి చెందిన మైనర్ బాలికను సైతం ఇలాగే లైంగికంగా వేధించారు. దీంతో తనకు విరక్తి వచ్చి ఇక్కడి నుంచి వెళ్లిపోయానని అంటాడాయన. తనలోని పాపభీతి ఇన్నాళ్లకు నిజం బయటకొచ్చేలా చేసిందని.. తాను గత కొంత కాలంగా అపరాధభావంతో కుమిలిపోతున్నట్టు చెప్పుకొచ్చారీ మాజీ పారిశుధ్య కార్మికుడు. తానీ పని చేస్తున్నప్పటి నుంచి తప్పుగానే భావించాననీ.. అయితే బలవంతానా తన చేత ఈ దుర్మార్గపు పని చేయించారనీ.. లేదంటే చంపేస్తామంటూ బెదిరించేవారని చెబుతాడీ మాజీ సఫాయి కార్మికుడు. తనకు ప్రాణహాని ఉందని కూడా చెబుతాడితను.. ఇక్కడి వంశపారంపర్య పాలనా పరంపర అలాంటిది. అందుకే ఈ ఆలయ ధర్మకర్త వీరేంద్ర హెగ్డేకి రాజ్యసభ్యత్వం ఇచ్చి గౌరవించింది కేంద్ర ప్రభుత్వం. ఆయన ఇది వరకే పద్మ పురస్కారాలతో పాటు ఇంకా ఎన్నో విశేష పురస్కారాలు అందుకున్నారు. ధర్మస్తల అంటే ఈ చుట్టుపక్కల ప్రాంతాల్లో అంతటి అశేష సామాజిక ప్రాధాన్యత ఉంది. కార్యమేదైనా హెగ్డే అనుమతి తీసుకునే స్థానికులు. వీరేంద్ర హెగ్డే వీరికొక ధర్మాధికారి మాత్రమే కాదు. అంతకన్నా మించి. ఆయనకు పరోపకారి అన్నదొక బిరుదు. ఈ ప్రాంత కీర్తి ప్రతిష్టల పతాక.. హెగ్డే కుటుంబం. ఈ ఆలయ చరిత్రతో ఈ జైన కుటుంబ చరిత్ర అంతగా మమేమకమై కనిపిస్తుంది. వీరేంద్ర హెగ్డే కుటుంబం తరతరాలుగా ఇక్కడి స్థానికుల నుంచి నీరాజనాలు అందుకుంటోంది. ఈ ప్రాంత వాసుల ఇంట్లో ఏ శుభకార్యం జరగాలన్నా ఆ మంజునాథుడే తమకు ఆనతిచ్చినట్టుగా హెగ్డే దగ్గరకు వచ్చి అనుమతి తీసుకుని వెళ్తారు. అంతగా ఇక్కడి ఆచార వ్యవహారాలు నడుస్తాయి. వారికేదైనా వివాదం వచ్చినా తీర్చుకోడానికి ఇక్కడికే వస్తుంటారు. గతంలో గ్రామ పెద్దలు, ఊరి పెద్దల పంచాయితీలు- తీర్పులు ఎలా సాగేవో.. ఇప్పటికీ ఇక్కడ అలాగే కొనసాగుతుంటాయి. ధర్మస్థల ఉదంతానికి సంబంధించి 8,842 పోస్టులు. వివిధ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ లో ధర్మస్తల ఉదంతానికి సంబంధించిన 8, 842 లింకులను తొలగించాలని కోర్టు ఆదేశించింది. గతంలో తమ దగ్గర పని చేసినపారిశుధ్య కార్మికుడు చేసిన ఆరోపణలకు సంబంధించిన ఫుటేజీ పూర్తిగా తొలగించాలని, వీటిని డీ- ఇండెక్స్ చేయాలని కోరారు హర్షేంద్ర. అంతే కాదు.. తన పిటిషన్లో ఆయన ఎక్స్, ఫేస్ బుక్, థ్రెడ్ వంటి ప్లాట్ ఫామ్స్ పై పోస్టుల గురించి కూడా ప్రస్తావించారు. ఈ వివాదంపై పలు యూట్యూబ్ చానెళ్లు, సోషల్, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాలో ప్రచురించడం, ప్రసారం చేయడం, ఫార్వర్డ్ చేయడం అప్ లోడ్ చేయడాన్ని నిషేధిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ధర్మస్థల మిస్టరీ మరణాల వివాదం అయితే ప్రస్తుతం దేశ వ్యాప్తంగా వైరల్. కారణమేంటంటే ధర్మస్తల ధర్మాధికారి వీరేంద్ర హెగ్డే ఒక రాజ్యసభ ఎంపీ. ఇంతటి ప్రశాంత వాతావరణంలోని ఈ ఆధ్యాత్మిక కేంద్రంలో ఇలాంటి మారణకాండ జరగటమేంటి? ఇంతకాలం ఇదెలా గుట్టుగా ఉంది? ఎవరికీ అనుమానం రాలేదు ఎందుకని? నదిలోనూ కొన్ని మృతదేహాలు పడేశానని ఆ పారిశుధ్య కార్మికుడు చెబుతుంటే.. మరి అప్పుడే ఆ మృతదేహాలు ఎక్కడో ఒక చోట తేలి.. కనిపించేవి కదా? ఒకటి రెండు తప్ప .. మరే కేసు కూడా ఇప్పటి వరకూ ఎందుకు వెలుగులోకి రాలేదన్నది షాకింగా ఉంది. ఇటు ప్రభుత్వమే కాదు అటు, హెగ్డే కుటుంబం కూడా దీన్నించి ఎలా బయట పడాలో అర్థంకాక సతమతమవుతోంది. మరి చూడాలి...

# కుషాయిగూడలో ఘనంగా 76వ తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

### - రక్తదానం, నిత్యవసర సరుకుల పంపిణీ, సఫాయి కార్మికులకు సన్మానం







**కుషాయిగూడ, సెప్టెంబర్ 17, (తెలంగాణ దిశ)** :తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని చర్లపల్లి డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం కుషాయిగూడ బస్టాండ్ ప్రాంగణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జాతీయ జెండా ఎగర వేసి సర్దార్ వల్లభాయ్ పటేల్ కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు చమరగీతం పాడి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేశారని గుర్తు చేశారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం.. కార్మికులకు నిత్యవసర సరుకుల పంపిణీ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు ను పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు చర్లపల్లి డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ ఆధ్వర్యంలో సేవాపక్షం 2025 కన్వీనర్ నాలాచర్ల జనార్ధన్, కో కన్వీనర్లు నాగమణి, సంపత్ ల పర్యవేక్షణలో కుషాయిగూడ బస్ స్టాప్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం జిహెచ్ఎంసి సఫాయి కార్మికులకు నిత్యవసర సరుకులు అందజేశారు. రక్తదాన శిబిరంలో 75 మంది నరేంద్ర మోడీ అభిమానులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్లు కాసుల సురేందర్ గౌడ్, గణేష్ ముదిరాజ్, ఆర్. వెంకటేశ్వర్లు (వెంకులు), ఆనంద్ గౌడ్, నాదం, హరినాయక్, లక్ష్మీనారాయణ, రమేష్ చౌదరి, బ్రహ్మచారి, దయానంద్, పిట్టల రాజు, గణేష్ గౌడ్, సహదేవ్ గౌడ్, రాంబాబు, అప్పి, బండారి అనిల్, వివేక్, శ్రీకాంత్, కళావతి, శంకర్ వంశరాజ్, రాజేష్ వంశరాజ్, రామకృష్ణ, ఆర్కే, యాదయ్య, సిహెచ్ లక్ష్మణ్, శ్రీశైలం, గొల్ల శ్రీను ముదిరాజ్, పిట్టల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ మెటీరియల్ పంపిణీ

### - విద్యార్థుల భవిష్యత్తు కోసం లయన్స్ కమలానగర్ స్ఫూర్తి ముందడుగు







**చర్లపల్లి, సెప్టెంబర్ 17, (తెలంగాణ దిశ)** :చర్లపల్లి డివిజన్ పరిధిలో చర్లపల్లి జడ్పిహెచ్ఎస్ పదవ తరగతి విద్యార్థులకు బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కమలానగర్ స్ఫూర్తి ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీష్ మెటీరియల్ పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇన్నారెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై విద్యార్థులకు మెటీరియల్‌ను అందజేశారు. ఈ మెటీరియల్‌ను రిటైర్డ్ హెచ్ఎం విజయ్‌కుమార్ వారి మేనల్లుడు స్వర్గీయ సిరిపురం హరిప్రసాద్ జ్ఞాపకార్థంగా అంద జేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, డీసీఎస్ రవికుమార్, డీసీటీ కిరణ్‌కుమార్, సిరిపురం రంగయ్య, లయన్ పీఆర్‌పి. రాజు, హెచ్ఎం ఆదినారాయణ, ఉపాధ్యాయులు సంజీవ్ రెడ్డి, ప్రకాష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దశా దిశా నిర్దేశం చేశారు. ముఖ్యఅతిథి ఇన్నారెడ్డి విద్యార్థులకు ప్రేరణ నిచ్చేలా సందేశమిచ్చారు. ఇంగ్లీష్ భాషపై పట్టున్న వారెప్పుడూ పోటీ ప్రపంచంలో వెనుకబడరన్నారు. ఇంగ్లీష్ బాగా నేర్చుకుంటే మంచి అవకాశాలు దక్కుతాయని అన్నారు. అంతే కాక తల్లిదండ్రులు, గురువులను గౌరవించే అలవాటు పెంచుకుంటే జీవితం విజయవంతమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకోవడానికి అందిన మెటీరియల్‌తో తమ భవిష్యత్తు బలపడుతుందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఆపరేషన్ మహాదేవ్ పేరే ఎందుకు..?

శ్రీనగర్, : పచ్చగా ఉన్న జమ్ము కాశ్మీర్లో కొద్ది నెలల క్రితం పహల్గాం ప్రాంతంలో ఉగ్రవాదులు దారుణానికి పాల్పడ్డారు. విచక్షణారహితంగా కాల్పులు చేపట్టి మన దేశ పౌరులను చంపేశారు. శ్వేతసౌదంలాగా వెలిగిపోతున్న కాశ్మీర్ రాష్ట్రంలో నెత్తుటి ఏర్లను పారించారు. ఈ ఘటన ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘాతుకానికి పాల్పడిన ఉగ్రవాదులు మొత్తం పాకిస్తాన్ ప్రేరేపిత ముష్కర మూకలని భారత ప్రభుత్వానికి ఇంటలిజెన్స్ వర్గాల ద్వారా తెలిసింది. దీంతో భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్తాన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఉగ్రవాద తాండాలను నేలమట్టం చేసింది. అయినప్పటికీ పహల్గాం దాడుల్లో పాల్గొన్నవారు సేఫ్ గా ఉండడం భారత భద్రతా దళాలకు ఏమాత్రం సంతృప్తి ఇవ్వలేదు. అప్పటినుంచి అదును కోసం ఎదురుచూస్తున్న భారత భద్రతా దళాలు ఆపరేషన్ చేపట్టాయి. పహల్గాం దాడులకు పాల్పడిన ఉగ్రవాదులను మట్టుపెట్టాయి. ఈ ఆపరేషన్ కు భారత భద్రత దళాలు మహదేవ్ అని పేరు పెట్టాయి. భద్రతా దళాలు చేసిన దాడిలో పహల్గాం ఘటనకు సూత్రధారి, లష్కరే తోయిబా కమాండర్ హసీం ముసా, మరో ఇద్దరు ఉగ్రవాదులు ఈ ఘటనలో కన్నుమూశారు.. ఆపరేషన్ మహదేవ్ లో చీనార్ కార్ప్స్, 24 రాష్ట్రీయ రైఫిల్స్, 4 పారా స్పెషల్ ఫోర్సెస్ పాల్గొన్నాయి. గడచిన రెండు వారాలుగా ఉగ్రవాదుల కోసం భద్రతా దళాలు గాలింపు చేపట్టాయి. దాచిగాం నేషనల్ పార్క్ పరిసర ప్రాంతంలో ఉగ్రవాదులు సంచరిస్తున్నట్టు మన భద్రత దళాలకు తెలిసింది. అక్కడ ఉన్న సంచార జాతుల వారు కూడా ఉగ్రవాదుల కదలికలపై సమాచారం అందించారు. ఈ క్రమంలో ఉగ్రవాదులు అడవిలో దట్టమైన చెట్ల కింద తవ్విన ఒక గుహలో తలదాచుకున్నట్టు సమాచారం. పక్కా సమాచారంతో భద్రతా దళాలు వారిని చుట్టుముట్టి.. ఒక్కసారిగా మట్టు పెట్టాయి.. ఈ దాడిలో లష్కరేతోయిబా, జై షే మహమ్మద్ ఉగ్రవాద గ్రూప్లకు చెందిన ఏడు మంది ముష్కరులను భద్రతా దళాలు అంతం చేశాయి. అయితే ఆపరేషన్ మహదేవ్ ఆగిపోలేదని.. ఇంకా కొనసాగుతూనే ఉంటుందని భద్రతా దళాలు చెబుతున్నాయి. దాచిగాంసమీపంలో మహదేవ్ అనే పర్వతం ఉంటుంది. అందువల్లే ఈ ఆపరేషన్ కు మహదేవ్ అని పేరు పెట్టారు. ఇక ఎన్కౌంటర్ జరిగిన ప్రాంతం జబర్వన్, మహదేవ్ పర్వతాల మధ్య ఉంది. అందువల్లే ఈ ఆపరేషన్‌కు ఆ పేరు పెట్టారు. ఇక్కడ మహదేవ్ పర్వతంలో శివుడు నడయాడాడని.. అందువల్లే ఈ పర్వతం మహిమా న్వితమైనదని స్థానికులు చెబుతుంటారు. ఇక్కడి దట్టమైన అడవిలో శివుడు తపస్సు చేశాడని.. దానికి సంబంధించిన ఆడవాళ్లు కూడా ఉన్నాయని స్థానికులు చర్చించుకుంటారు. టెర్రరిస్టులను పట్టించిన చైనా ఫోన్: టెర్రరిస్టులను పట్టించిన ు-82 అల్ట్రాసెట్ శాటిలైట్ ఫోన్‌లు మనదేశం దశాబ్దమున్నర కిందటే నిషేధించింది. 2020 గల్వాన్ లోయ ఘర్షణల తర్వాత చైనీస్ టెలికాం సంస్థలైన హువాయ్, జిఇ ఉత్పత్తులపై నిషేధం విధించింది. భారత వైర్‌లెస్ టెలిగ్రాఫీ యాక్ట్, 1933 సెక్షన్ 6, ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ సెక్షన్ 20 ప్రకారం అమలులోకి వచ్చింది. ఎందుకంటే ఈ ఫోన్‌లు చైనాకు చెందిన టియాంటాంగ్-1 శాటిలైట్ నెట్‌వర్క్‌తో రహస్య కమ్యూనికేషన్‌కోసం అనుసంధానం చేయబడ్డాయి. ు-82 ఫోన్‌లు సాధారణ స్మార్ట్‌ఫోన్‌ల లాగా కనిపిస్తాయి. అంతర్గత శాటిలైట్ యాంటెన్నాలు వీటిని గుర్తించలేవు . బైసరన్ లోయలో మూడు శాటిలైట్ ఫోన్ సిగ్నల్‌లు గుర్తించబడ్డాయి. పెహల్గామ్ దాడికి ముందు రెక్కీ కోసం చైనా శాటిలైట్ ఫోన్‌లనే ఉగ్రవాదులు యూజ్ చేశారు

# బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17, (తెలంగాణ దిశ)** : సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రగతి నగర్ బీజేపీ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ ప్రగతి నగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను విమోచన దినోత్సవంగా జరపాల్సిందేనని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎంఐఎం పార్టీ కి బయపడి తెలంగాణ విమోచన దినం పేరుతో అధికారికంగా జరుపకుండా ప్రజా పాలన అని కొత్త పేర్లతో చరిత్రను వక్రీకరించే విధంగా జరపటం అనేది సిగ్గు చేటన్నారు. ఆనాటి రజాకార్ల అరాచకాలకు, అమానవీయ చర్యలకు వ్యతిరేకంగా, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ ప్రజల తెగువ గొప్పదని కొనియాడారు. బీజేపీ తెలంగాణలో అధికారంలోకి రాగానే సెప్టెంబర్ 17 ని ఖచ్చితంగా విమోచన దినంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ప్రగతి నగర్ ఐఎన్ సిఓఐఎస్ చౌరస్తాలో మోడీ చిత్రపటం వద్ద కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు, ప్రొఫెసర్ చంద్రమౌళి, శ్రీధర్ రెడ్డి, ప్రగతి నగర్ ప్రధాన కార్యదర్శులు మదన్ గౌడ్, సాయి కిషోర్, యువమోర్చా అధ్యక్షులు అనిరుద్ర, ఉపాధ్యక్షులు శివకుమార్ గుప్తా, సత్యనారాయణ, అశోక్ మరియు పార్టీ నాయకులు వేణుమాధవ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# తలసరి ఆదాయంలో కర్ణాటక టాప్

బెంగళూరు : భారతదేశంలో ఇప్పుడు తలసరి ఆదాయం ఎంత ఉందో కేంద్ర ప్రభుత్వం లెక్కలు వెల్లడించింది. అలాగే, గత పదేళ్లలో మన దేశంలో ప్రజల సగటు ఆదాయం ఎంత పెరిగిందో కూడా తెలిపింది. అయితే, ఈ పెరుగుదల అన్ని రాష్ట్రాల్లో ఒకేలా లేదు. కొన్ని రాష్ట్రాలు బాగా ముందున్నాయి.. మరికొన్ని వెనుకబడ్డా యి. అసలు తలసరి ఆదాయం అంటే ఏంటి? ఏ రాష్ట్రం ఎంత ముందుందో వివరంగా తెలుసుకుందాం. భారతదేశ సగటు తలసరి ఆదాయం 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 1,14,710కి చేరింది. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో ఈ విషయాన్ని ప్రకటించారు. పదేళ్ల క్రితం అంటే 2014-1 5లో ఇది రూ. 72,805 మాత్రమే. అంటే పదేళ్లలో రూ. 41,905 పెరిగిం ది. అయితే, అన్ని రాష్ట్రాల్లో ఈ ఆదాయం ఒకేలా పెరగలే దు. ఆర్థికాభివృద్ధిలో తేడాలు, వివిధ రంగాల పనితీరు, ప్రభుత్వ విధానాల వల్ల ఈ మార్పులు ఉన్నాయని పంకజ్ చౌదరి వివరించా రు. నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ ఇచ్చిన లెక్కల ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరానికి తలసరి ఆదాయంలో కర్ణాటక ముందుంది. కర్ణాటకలో తలసరి ఆదాయం రూ. 2,04,605. తలసరి ఆదాయంలో ముందున్న టాప్ 10 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు వరుసగా కర్ణాటక రూ. 2,04,605, తమిళనాడు రూ. 1,96,309, హర్యానా రూ. 1,94,285, తెలంగాణ రూ. 1,87,912, మహారాష్ట్ర రూ. 1,76,678, హిమాచల్ ప్రదేశ్ రూ. 1,63,465, ఉత్తరాఖండ్ రూ. 1,58,819, పుదుచ్చేరి రూ. 1,55,533, ఆంధ్రప్రదేశ్ రూ. 1,41,609, పంజాబ్ రూ. 1,35,356లుగా ఉన్నాయి. తమిళనాడు ఆర్థిక మంత్రి తంగం తెన్నరసు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ భారతదేశంలో తమిళనాడు రెండో అత్యధిక తలసరి ఆదాయాన్ని సాధించిందని చెప్పారు.

# కాప్రా మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం..

### - రాకపోకలకు ఇబ్బందులు..






**కాప్రా, సెప్టెంబర్ 17, (తెలంగాణ దిశ)** :కాప్రా మున్సిపల్ ఇంజనీర్ అధికారుల నిర్లక్ష్యం కాప్రా డివిజన్ పరిధిలోని హరిత ఎన్ క్లేవ్ వాసులకు శాపంగా మారింది. ప్రధాన రహదారి నుంచి కాలనీలోకి నీళ్లు వస్తున్నాయని రోడ్డు వైపు కాంక్రీట్ తో పెద్దగా ఆనకట్ట వేసి కాలనీ నీటిని ఎటు పోకుండా చేసారు. దీంతో కాలనీ గేటు వద్ద వర్షం నీరు పేరుకు పోయి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. కాలనీలోకి వెళ్ళే ప్రధాన రోడ్డు వర్షం పడిందంటే చాలు మోకాళ్ళ లోతు నీళ్ళు నిలుస్తుండడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడూ వర్షం కురిసిన ఇక్కడ ఇదే పరిస్థితి నెలకొంటుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

# కుషాయిగూడ పిహెచ్ సీలో స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్

## - అక్టోబర్ 2 వరకు ప్రత్యేక వైద్య, ఆరోగ్య శిబిరాలు - ఉచిత కంటి పరీక్ష శిబిరానికి విశేష స్పందన





**ఏఎస్ రావునగర్, సెప్టెంబర్ 17, (తెలంగాణ దిశ) :** కుషాయిగూడ (జమ్మిగడ్డ) పిహెచ్ సీలో స్వస్థ్ నారీసశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పిహెచ్ సీ ఇంచార్జీ డాక్టర్ రమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా 150 మంది రోగులను పరీక్షించి అవసరమైన మందులను అందజేశారు. అవసర మైన రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి నేత్ర వైద్య నిపుణురాలు డాక్టర్ రమాదేవి,మల్కాజిగిరి ఏరియా ఆసుపత్రికి చెందిన కంటి సంరక్షణ నిపుణులు మహేందర్ చారి హాజరయ్యారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా పక్షం రోజుల పాటు ఆరోగ్య ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండు వరకు వివిధ రకాల వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖతో పాటు మహిళా, పిల్లల అభివృద్ధి మంత్రిత్వ శాఖ నేతృత్వంలో మహిళలు, పిల్లల కోసం సమగ్ర ఆరోగ్య సేవలను అందిస్తామన్నారు. మహిళలకు మెరుగైన వైద్యసేవలే లక్ష్యంగా స్వస్థ్ నారీ అభియాన్ - ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించి కుటుంబాలను స్వశక్తిగా బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు. మహిళలకు ఆరోగ్యంపై అవగాహన పెంచడం, పోషకాహార ఆవశ్యకత గురించి వివరిస్తామన్నారు. కుటుంబాలను స్వశక్తిగా బలపేతం చేయడం కోసం, తల్లీబిడ్డల ఆరోగ్యం ప్రధాన లక్ష్యంగా వైద్య బృందాలు సేవలను అందిస్తాయని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ముఖ్యంగా కమ్యూనికేట్ కానివ్యాధులు, పోషణ,తల్లి ఆరోగ్యం,వ్యవస్థీకృత ఆరోగ్య శిబిరాల ద్వారా మహిళల మానసిక శ్రేయస్సు పై దృష్టి సారిస్తామన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 20న గైనకాలజీ క్యాంప్, 24నహౌజనరల్ ఫిజీషియన్ క్యాంప్ 27న మానసిక వైద్యులతో ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.



# నీతి, నిజాయితీతో ప్రజలకు సేవలు అందించాలి

## - మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి







**మేడ్చల్‌కలెక్టరేట్, సెప్టెంబర్ 17, (తెలంగాణ దిశ) :** ప్రభుత్వ ఉద్యోగులు తమ విధి నిర్వహణలో ప్రజలకు తమ వంతు సేవ అందిస్తూనే, తమ గౌరవాన్ని కాపాడుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ మను చౌదరి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందరికి తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులు నీతి నిజాయితీగా తమ విధులు నిర్వహిస్తూ తమ గౌరవాన్ని కాపాడుకోవాలని తెలిపారు. అనంతరం తెలంగాణ గీతానికి గౌరవ వందనం చేసారు. ముందుగా జిల్లా కలెక్టరు,డిసిపిలు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింహులు, జిల్లా గ్రంధాలయ సంస్థ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్,డిఇఓ విజయకుమారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంమోహన్, ఇంచార్జీ డిఆర్డిఓ పిడి కాంతమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సృజనాత్మకతతో సమాజానికి మేలు చేయాలి

## - కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు





**మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 17, (తెలంగాణ దిశ) :** విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని (జయంతి) వేడుకలను బుధవారం మేడ్చల్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి టి. ఝాన్సీరాణి జ్యోతి ప్రజ్వలన చేసారు. విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఝాన్సీరాణి మాట్లాడుతూ విశ్వకర్మ మహర్షి దేవతల దివ్య శిల్పి, ఆయనే సృష్టికర్త, శిల్పకళా నిపుణుడు, లోక నిర్మాణ కర్తగా ప్రసిద్ధి పొందారని అన్నారు. పురాణాల ప్రకారం విశ్వకర్మ దేవాలయాలు, యంత్రాలు, ఆయుధాలు, భవనాలు నిర్మించారని అన్నారు. విశ్వకర్మ జయంతి రోజు ముఖ్యంగా శిల్పులు, వడ్రంగులు, ఇంజనీర్లు, కార్మికులు, యంత్రాంగ నిపుణులు తమ పనిముట్లకు పూజలు చేస్తారని గుర్తు చేశారు.

ఈ పండుగ కృషి, శ్రమ, సృజనాత్మకతకు ప్రతిక అని పేర్కొన్నారు. ఈ విశ్వకర్మ జయంతి సందర్భంలో మనమందరం శ్రమను గౌరవిద్దాం, ప్రతి వృత్తిని సమానంగా చూడాలన్నారు. సృజనాత్మకతతో సమాజానికి మేలు చేయాలని పేర్కొన్నారు.

ఈకార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.సాంబశివ రావు, జిల్లా విద్యాధికారి ఐ.విజయ కుమారి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కాంతమ్మ, జిల్లా పౌర సంభందాల శాఖ అధికారి స్వర్ణలత, జిల్లా ఉపాధికల్పనా శాఖ అధికారి యం. రాధిక, కలెక్టర్ కార్యాలయం అడ్మినిస్రేటివ్ ఆఫీసర్ ఎల్. రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## - టి జేఏసీ కన్వీనర్ మెరుగు మధు



**భువనగిరి,సెప్టెంబర్ 17, (తెలంగాణ దిశ) :** తెలంగాణ ఉద్యమ కారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని టి జేఏసీ కన్వీనర్ మెరుగు మధు, కో కన్వీనర్ మాటూరి అశోక్ కోరారు. తెలంగాణ విమోచనదినోత్సవ సందర్భంగా అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మలి దశ ఉద్యమంలో పాల్గొన్న నాయకులను గత ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురిచేసిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని అన్నారు. నాటి ఉద్యమంలో బహుజన సమాజమే పూర్తిగా పాల్గొని రాష్ట్రాన్ని సహకారం చేసుకున్నామని అన్నారు. ప్రభుత్వాలు సామాజిక తెలంగాణ కోసం కృషి చేయాలని, ఉద్యమకారులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు కొలుపుల రమేష్, సిపిఐ నాయకులు అబ్దుల్ ఇమ్రాన్, బిజెపి జిల్లా నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్, కె. అచ్చయ్య,కొత్త బాలరాజు, న్యాయవాది బాబురావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త నరసింహస్వామి, కాంగ్రెస్ నాయకులు సలావుద్దీన్, సిపిఎం నాయకులు మాయకృష్ణ, ఉద్యమకారులు బానోతు బాలన్, ఆటోజాక్ నాయకులు గణేష్, లక్ష్మణ్, షబాన్కర్ వెంకటేష్, తాపీ మేస్త్రీల సంఘం నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

# దమ్మాయిగూడలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు






**దమ్మాయిగూడ, సెప్టెంబర్ 17, (తెలంగాణ దిశ) :** దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం ప్రాంగణంలో కమిషనర్ వెంకట్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచరిక వ్యవస్థ నుంచి తెలంగాణ సమాజం ప్రజాస్వామిక వ్యవస్థలోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అవుతుందన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఈ సందర్భంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. అనంతరం సాయుధ పోరాటంలో పాల్గొన్న వారిని గుర్తు చేసుకొని నివాళులు అర్పించారు. అనంతరం స్వచ్ఛత హి సేవ 2025 కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు. అదే విధంగా అందరూ కలిసికట్టుగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరుతూ దమ్మాయిగూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో మానవహారం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఈఈ ఎస్. బాల మురళి, మున్సిపల్ మేనజర్ ఎ. వెంకటేశం, కీసర పంచాయతీ కార్యదర్శి గంగన్న, చీర్యాల పంచాయతీ కార్యదర్శి నారాయణ గౌడ్, సానిటరీ ఇన్ స్పెక్టర్ రాంరెడ్డి, ప్రజా ప్రతినిధులు ,పట్టణ పెద్దలు, మున్సిపల్ సిబ్బంది మహిళా సంఘాలు, ఆర్ పిలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# శాతవాహనలో బాలుర హాస్టల్ వార్డెన్ గా డా.కిరణ్ నియామకం



శాతవాహన విశ్వవిద్యాలయ బాలుర వసతి గృహ వార్డెనుగా వృక్షశాస్త్ర విభాగ అధిపతి సహాయ ఆచార్యులు డాక్టర్ సాయిని కిరణ్‌నియమితులయ్యారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ ఆదేశాలతో రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవి కుమార్ నియామక పత్రాన్ని అందచేసారు. ఈ సందర్భంగా పరీక్షల నియంత్రణ అధికారి డా.సురేష్ కుమార్, ఓఎస్డి టు విసి డా.హరికాంత్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జయంతి, అధ్యాపకు లు, విద్యార్థిని విద్యార్థులు డా.కిరణ్ ను అభినందించారు.

# కార్పెంటర్స్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ పూజ మహోత్సవం








**ఏఎస్ రావునగర్, సెప్టెంబర్ 17, (తెలంగాణ దిశ) :** కాప్రా కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీ విరాట్ విశ్వకర్మ పూజ మహోత్సవ కార్యక్రమం కాప్రా సర్కిల్ భవాని నగర్ కమ్యూనిటీ హాల్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుషాయిగూడ సర్కిల్ ఇన్ స్పెక్టర్ భాస్కర్ రెడ్డి హాజరై విశ్వకర్మ పతాకాన్ని ఎగర వేశారు. కమిటీ సభ్యులు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాప్రా కార్పెంటర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు గజ్వేల్ వెంకటేష్ చారి, ముఖ్య సలహాదారులు జ్యోతిర్మయి చారి, అధ్యక్షులు రాజు చారి, ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి, కోశాధికారి సద్గురు చారి, కార్యవర్గ సభ్యులు భార్గవ చారి, నరసింహ చారి, గగన్ కుమార్, పూర్ణాచారి, ప్రకాష్ బాబు, యాదగిరి చారి, సంపత్ చారి, శేఖర్ చారి, రాంబాబు, చంద్రశేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# పెంటఖుర్దులో కొత్త కల్యాణీ చాళుక్యుల శాసనం



హైదరాబాద్: నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని పెంటఖుర్దులో కొత్త కల్యాణి చాళుక్యుల శాసనం వెలుగు చూసిందని కొత్త తెలంగాణ చరిత్రబృందం కన్వీనర్, చరిత్రకారులు శ్రీరామోజు హరగోపాల్ తెలిపారు. గ్రామానికి చెందిన శివాలాయ భక్తుల కృషివల్ల ఈ శాసనంగురించి తెలియవచ్చిందని చెప్పారు. 'పెంటఖుర్దులో శిథిల శివాలయముండేది. 1984లో నాటి గ్రామ సర్పంచు పరుచూరు రాంచందర్ రావు, యలవర్తి జయరామారావు, కొడాలి సూర్యుడమ్మ ఈ దేవాలయాన్ని పునరుద్ధరించారు. ఈ సందర్భంగా పురాత ఆలయ శిథిలాలలో లభించిన శాసనస్తంభాన్ని భద్రపరిచారు. ఈ శాసనంలోని విషయాన్ని తెలుసుకోవడానికి గ్రామానికి నివాసులు బీవీ భాస్కర్ రెడ్డి,గడ్డం వీరరాజారావు, మద్దినేని శ్రీనివాసరావు, ముక్కల శ్రీనివాసరెడ్డి, కొత్తపల్లి నాగేశ్వరరావు, చిట్టెం శివసాయిపటేల్, గైని గంగారాం, జంగం సంజప్ప, నాగల్ల కోటేశ్వరరావు, బీ.నాగిరెడ్డి, డీ.హరీశ్ చేసిన కృషివల్ల కొత్తశాసనం వెలుగులోకి వచ్చింది.

# నాగారంలో స్వచ్ఛతా హీ సేవా, ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు






**నాగారం,సెప్టెంబర్ 17, (తెలంగాణ దిశ):** స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంతో పాటు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగారం పురపాలక సంఘంలో శుభ్రత, ప్రజాపాలనపై బుధవారం వివిధ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా కమిషనర్ జెండా ఆవిష్కరించారు. అనంతరం పురపాలక సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, యువతతో కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞను పఠించారు. తదనంతరం పట్టణంలోని ప్రధాన వీధులలో స్వచ్ఛత ర్యాలీ నిర్వహించి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పట్టణంలోని రోడ్లు, పార్కులు, ప్రభుత్వ భవనాల పరిసరాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి చెత్త తొలగింపు, శుభ్రత చర్యలు తీసుకున్నారు. అనంతరంకమిషనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రతమన బాధ్యత మాత్రమే కాదుమన సంస్కృతిలో కూడా ఒక ముఖ్య భాగమన్నారు. ప్రతిపౌరుడు పరిశుభ్రతకు కట్టుబడి ఉంటేనే ఆరోగ్యం, అభివృద్ధి సాధ్యమ వుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ సంతోష్ కుమార్, మేనేజర్ సురేష్ రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్‌నాగేశ్వరరావు, టౌన్ ప్లానింగ్ ఇంచార్జీ తిరుపతి రెడ్డి,ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ బి. శ్రవణ్ కుమార్ సహ మున్సిపాలిటీ సిబ్బంది, గ్రామస్తులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అజారుద్దీన్ కే అవకాశం



**హైదరాబాద్, తెలంగాణ దిశ :** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనేది హాట్ టాఫిక్‌గా మారింది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణంతో ఇక్కడ బైపోల్ రాగా.. అధికార కాంగ్రెస్ నుంచి ఎవరు పోటీ చేస్తారనే విషయం ఆసక్తిగా మారింది. ఈ నేపథ్యంలో ఉప ఎన్నిక అభ్యర్థి ఎంపికపై కాంగ్రెస్ పార్టీ దాదాపు ఒకనిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్ అభ్యర్థి ఎంపికపై ఓ క్లారిటీ ఇచ్చారు. స్థానిక వ్యక్తికే టికెట్ ఇస్తామని ప్రకటించారు.ఈ ఉప ఎన్నికకు కాంగ్రెస్ నుంచి పలువురి పేర్లు చర్చల్లో ఉన్నాయి.గతంలో ఇదే స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన భారత మాజీ క్రికెటర్, సీనియర్ కాంగ్రెస్ నేత మహ్మద్ అజారుద్దీన్, దివంగత నేత పీజేఆర్ కూతురు విజయా రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నిహితుడైన రోహిన్‌రెడ్డి, నవీన్ యాదవ్, నాంపల్లి నుంచి పోటీ చేసి ఓడిపిపోయిన ఫిరోజ్ ఖాన్ తదితరులు రేసులో ఉన్నారు. తాజాగా, కాంగ్రెస్ మైనారిటీ ప్రతినిధు లు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌ను కలిశారు. కేబినెట్‌లో మైనారిటీలకు ప్రాతినిధ్యం లేనందున.. కనీసం ఈఉప ఎన్నికటికెట్‌ను తమ వర్గానికి కేటాయించా లని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో వారు అజారుద్దీన్ పేరును బలంగా బలపరిచినట్లు సమాచారం.ఈ విజ్ఞప్తిని పీసీసీ చీఫ్ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లగా.. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అజారుద్దీన్ వైపే అధిష్టానం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయమై తెలంగాణ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌లు సీఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తున్నట్లు తెలిసింది. అభ్యర్థిగా అజారుద్దీన్ పేరును ఫిక్స్ అయ్యారని.. అధికారికంగా ప్రకటించటం ఒక్కటే మిగిలి ఉందని కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

కాగా, ఈ నిర్ణయంపై ఫిరోజ్ ఖాన్ అసహనం వ్యక్తం చేశారు. ఇవాళ మీడియాతో మాట్లాడిన ఆయన.. గెలిచే వారికే అవకాశం ఇవ్వాలని అన్నారు. స్థానికులకే టికెట్ ఇస్తామనటం సరికాదన్నారు. రాహుల్, ప్రియాంక ఎక్కడ్నుంచి ఎంపీలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారో ఓసారి తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. కాగా, ఈ ఉప ఎన్నికను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. హైదరాబాద్‌లో కాంగ్రెస్ బలాన్ని చూపించడానికి, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇది ఒక బలమైన సంకేతంగా కాంగ్రెస్ భావిస్తుంది. ఈ ఉప ఎన్నిక ఫలితం తెలంగాణ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించనుందని. బీజేపీ సైతం జూబ్లీహిల్స్ బైపోల్‌లో విజయం సాధించి సత్తా చాటాలని ఉవ్విలూరుతోంది.

# చైనాలో భారీ వర్షాలకు కొట్టుకుపోయిన బంగారం షాపు

## నగల కోసం ప్రజలు వెతుకులాట నెట్టింట వైరల్‌గా మారిన దృశ్యాలు



బీజింగ్, : చైనాలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో చాలాచోట్ల మెరుపు వరదలు సంభవించాయి. షాంగ్జీ ప్రావిన్స్‌లో వరదల కారణంగా ఓ నగల దుకాణంలో నుంచి బంగారం, వెండి ఆభరణాలు కొట్టుకుపోయాయి. దీంతో వాటిని వెతికేందుకు వీధుల్లో స్థానికులు పోటీపడ్డారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. కొందరు ఈ పని కోసం వానలో తడుస్తూ వెతకడం మొదలు పెట్టారు. షాపు ముందు నుంచి కాలువలా వెళ్లిన చోటల్లా వెతుకుతూ కనిపించారు. షాంగ్జీ ప్రావిన్స్‌లోని వుచి కౌంటీ–లో జులై 25న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ప్రాంతం సముద్రతీరానికి సమీపంలో ఉంటుంది. ఇక్కడ స్థానికంగా ఉన్న లావోఫెంగ్జియాంగ్ ఆభరణాల దుకాణాన్ని ఎప్పటిలాగే ఉదయం సిబ్బంది తెరిచారు. అప్పటికే భారీ వర్షాలతో ఆ ప్రాంతమంతా జలమయమైంది. చూస్తుండగానే వరద నీరు దుకాణంలోకి చొచ్చుకొచ్చింది. వరద ఉద్ధృతి పెరగడంతో కళ్లముందే దుకాణంలోని నగలు, సేఫ్ బాక్స్ కొట్టుకుపోయాయి. కొట్టుకుపోయిన వాటిల్లో బంగారు హారాలు, గాజులు, ఉంగరాలు, చెవి దుద్దులు, వజ్రపు ఉంగరాలు, వెండి ఆభరణాలు ఉన్నట్లు– దుకాణ యజమాని తెలిపారు. సేఫ్ బాక్సులో రీసైకిల్ చేసిన బంగారంతో పాటు భారీగా నగదు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. దాదాపు 20 కిలోల బంగారం, నగదు గల్లంతైనట్లు– తెలిపారు. వీటి విలువ 10 మిలియన్ యువాన్లు అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.12కోట్ల పైనే ఉంటుందని వెల్లడించారు. బంగారం కొట్టుకుపోయిన విషయం తెలియగానే స్థానికులు పెద్దఎత్తున వీధుల్లోకి చేరి బంగారం కోసం వెతకడం ప్రారంభించారు. కొందరు స్వచ్ఛందంగా తమకు దొరికిన ఆభరణాలను వెనక్కి ఇచ్చేశారని దుకాణ యజమాని తెలిపారు. ఇప్పటివరకు కేజీ బంగారం తమ వద్దకు చేరిందన్నారు. రోజులు గడుస్తున్నా మిగతా బంగారం కోసం స్థానికులు వెతుకుతూనే ఉన్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఇలా వెతుకుతున్న వారిని చూసి మరికొందరుకూడా రంగంలోకి దిగడం విశేషం.

# గాజాలో ఆకలిచావులు



గాజా: హమాస్‌ను శిక్షించే పేరుతో గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం మొదలుపెట్టి 22 నెలలు కావస్తున్నది. ఆ లక్ష్యం ఎప్పుడు నెరవేరుతుందో తెలియదు గానీ 20 లక్షల మంది గాజావాసులు మాత్రం నిత్యం నరకం అనుభవిస్తున్నారు. ఎడతెరిపి లేకుండా జరుపుతున్న దాడులతో ఇజ్రాయెల్ సాగిస్తున్న దురాక్రమణ యుద్ధం అన్ని హద్దులూ దాటిపోయిందని చెప్పవచ్చు. ఇజ్రాయెల్ దాడుల్లో మరణించినవారి సంఖ్య 60 వేలు దాటడం ప్రపంచాన్ని దిగ్భ్రమకు గురిచేస్తున్నది. మృతుల్లో అత్యధికులు మహిళలు, చిన్నపిల్లలే కావడం మరీ దారుణం. ఆకాశం నుంచి కురుస్తున్న అగ్నిగోళాలతో బూడిదకుప్పగా మారిన గాజాలో ఆకలికేకలు మిన్నంటుతున్నాయి. పోషకాహార లోపంతో చిక్కిశల్యమైన పసివాళ్ల ఫొటోలు హృదయాలు ద్రవింపజేస్తున్నాయి. తల్లులు పిల్లలకు పాలసీసాల్లో ఉత్త నీళ్లు పడుతున్నారంటే అక్కడ ఎంతటి దీనస్థితి నెలకొన్నదో తెలుస్తున్నది. సుమారు రెండేండ్లుగా గాజా ఆహార కొరతను ఎదుర్కొంటున్నది. ఇటీవలి కాలంలో ఇజ్రాయెల్ అష్టదిగ్బంధం చేస్తుండటం వల్ల ఆహార పదార్థాలు బాధితులకు చేరుకోవడం గగనమవుతున్నది. ఫలితంగా పోషకాహార లోపం ప్రమాదకర స్థాయికి చేరుకుంటున్నది. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ఈ ఏడాది ఇప్పటివరకు 74 ఆకలిచావులు సంభవిస్తే అందులో 63 ఒక్క జూలైలోనే జరిగాయి. మృతుల్లో 24 మంది ఐదేండ్ల లోపు పసిపిల్లలు కావడం విషాదకరం. గాజాలో ప్రతి ఐదుగురు పిల్లల్లో ఒకరు తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. వారి సంఖ్య కేవలం రెండు నెలల్లోనే మూడింతలు కావడం ప్రమాద ఘంటికలు మోగిస్తున్నది. గాజాలో ఆహార సమస్య సంక్షోభంగా మారుతున్నదని ఇది సూచిస్తున్నది. ప్రపంచదేశాలు, ముఖ్యంగా యూరోపియన్ యూనియన్ సహాయం అందించేందుకు ప్రయత్నిస్తున్నాయి. కానీ, ఇజ్రాయెల్ సహాయ బృందాలపైనా దాడులు జరుపుతుండటం తీవ్రమైన మానవీయ సంక్షోభానికి దారితీసింది. తక్షణం చర్యలు చేపట్టకపోతే పెద్దఎత్తున ఆకలిచావులు తప్పవని ఐరాస అత్యవసర సహాయ విభాగం అధిపతి కీత్ ఫ్లెచర్ ఒక నివేదికలో హెచ్చరించడం గమనార్హం. ఐరాస అధికారికంగా క్షామాన్ని ప్రకటించేందుకు సిద్ధమవుతున్నట్టు వార్తలు వెలువడుతున్నాయి. 'అమ్మ పెట్టదు, అడుక్కు తిననివ్వదు' అన్నట్టుగా ఇజ్రాయెల్ అనుసరిస్తున్న మొండివైఖరి ఫలితంగా నేడు గాజాలో కృత్రిమ క్షామం నెలకొన్నదన్నది వాస్తవం. ప్రపంచ దేశాలు పంపిస్తున్న మానవతా సాయం సరిహద్దుల్లో మురుగుతుంటే, అటు గాజా పౌరులు ఆకలితో అలమటిస్తున్నారు. హమాస్ పాలన స్థిరపడుతుందనే సాకుతో ఇజ్రా యెల్ ఆహార పదార్థాల సరఫరాను అడ్డుకుంటుండటం విడ్డూరం. ఇన్నాళ్లూ ఆహార కొరత లేదన్నట్టుగా వ్యవహరించిన ఇజ్రాయెల్ 'కొంత మేర' ఆకలి సమస్య ఉన్నట్టు అంగీకరించడం మరీ విడ్డూరం. అంతర్జాతీయంగా విమర్శలు అధికం కావడంతో ఇజ్రాయెల్ దాడులకు రోజువారీగా పరిమిత విరామం అమలు చేయనున్నట్టు ప్రకటించింది. అది 'సంపూర్ణ విరామం'గా ఎప్పుడు మారుతుందా? అని ప్రపంచం వేయి కండ్లతో ఎదురుచూస్తున్నది.

## ఏఎంసి చైర్మన్ వెంకన్న ను సన్మానించిన

# సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని, తెలంగాణ దిశ :** మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియామకమైన కుడుదుల వెంకన్నను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, సంఘ డైరెక్టర్లు శాలువాతో ఘనంగా సత్కరించినారు. మంథని ఏఎంసి కార్యాలయంలో వెంకన్నకు టోపీ బహుకరించినారు. డైరెక్టర్లు కన్నేబోయిన ఓదెలు, ఎండి అంకుస్, రావికంటి వెంకటేష్ లతో పాటు పాలక వర్గాన్ని శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు నమ్మిన బంటుగా ఉంటూ గత ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబు విజయంలో వెంకన్న కీలక పాత్ర పోషించారని అన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన వెంకన్నకు కాంగ్రెస్ పార్టీ ద్వారా తగిన గుర్తింపు లభించిందని అన్నారు. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వెంకన్న ను ఏఎంసి చైర్మన్ గా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు లకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.

ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు కొత్త శ్రీనివాస్, లెక్కల కిషన్ రెడ్డి, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, నాయకులు ఊదరి శంకర్, పెంటరి రాజు, సాదుల శ్రీకాంత్, దొరగోర్ల శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పెద్దపెల్లి జిల్లా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, నాయకులు పర్శవేని మోహన్,ఆరెల్లి వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రిలో ఫ్యామిలీ మల్టీప్లెక్స్


**రాజమండ్రి, తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రిలో సినిమా చరిత్రలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. ప్రకృతి వేదిక అనే సంస్థ దేశంలోనే మొదటిసారిగా, కొత్తగా విడుదలయ్యే సినిమాలను కూడా చూపించే ప్రైవేట్ సినిమా థియేటర్లను ప్రారంభించింది. ఇవి కేవలం ఫ్యామిలీలు, ఫ్రెండ్స్ గ్యాంగ్స్ కోసం ప్రత్యేకంగా బుక్ చేసుకోవచ్చు. ఇది సినిమా చూసే అనుభూతిని పూర్తిగా మార్చబోతోంది. క్యూబ్ సినిమా టెక్నాలజీస్‌తో కలిసి, ప్రకృతి వేదిక తమ కాంప్లెక్స్‌లోనే రెండు ప్రత్యేకమైన 20 సీట్ల లగ్జరీ థియేటర్లను అందుబాటులోకి తెచ్చింది. ఇందులో ఒక వైపు సొంతంగా సినిమా చూస్తున్నామనే ఫీలింగ్, మరోవైపు కొత్త సినిమా మొదటి రోజు చూసే థ్రిల్ రెండూ ఉంటాయి. ఈ కొత్త కాన్సెప్ట్‌ను మినీ మల్టీప్లెక్స్ అని పిలుస్తున్నారు. ఇందులో రెండు వేర్వేరు స్క్రీన్‌లు ఉంటాయి. ఒక్కో స్క్రీన్‌ను ఒకే కుటుంబం లేదా ఒకే గ్రూప్ బుక్ చేసుకోవచ్చు. దీనివల్ల ప్రేక్షకులు కొత్త సినిమాలను జనాల రద్దీ లేకుండా, చాలా సౌకర్యంగా చూడొచ్చు. డిజిటల్ సినిమా సొల్యూషన్స్‌లో ముందున్న క్యూబ్ సినిమా టెక్నాలజీస్‌తో కలిసి పని చేయడం వల్ల, ఇక్కడ సినిమా హాల్‌లో ఉండే అద్భుతమైన సౌండ్, పిక్చర్ క్వాలిటీతో పాటు, సినిమా డిస్ట్రిబ్యూటర్ల నెట్‌వర్క్‌తో నేరుగా అనుసంధానమై ఉంటుంది. భారతదేశ వినోద మార్కెట్‌లో ఇది ఒక పెద్ద మార్పు. చాలా చోట్ల ప్రైవేట్ స్క్రీనింగ్ రూమ్‌లు ఉన్నా, వాటిలో సొంతంగా ఓటీటీ నుంచి తెచ్చుకున్న సినిమాలు మాత్రమే చూడగలం. కానీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి సినిమాలను వాణిజ్యపరంగా ప్రదర్శించడానికి లైసెన్స్ పొందిన మొదటి సంస్థ ప్రకృతి వేదిక. అంటే, డిస్ట్రిబ్యూటర్లు విడుదల చేసే కొత్త సినిమాలను చట్టబద్ధంగా ఇక్కడ చూపించవచ్చు. ప్రకృతి వేదిక వ్యవస్థాపకుడు జి.వి. శ్రీరాజ్ మాట్లాడుతూ.. "ఈ కమర్షియల్ లైసెన్స్ పొందడం, క్యూబ్ సినిమా లాంటి పెద్ద సంస్థతో కలిసి పని చేయడం చాలా ముఖ్యం. దీనివల్ల మేము అధికారికంగా సినిమా డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ లో భాగమయ్యాం. దేశంలోనే ఈ లెవల్లో మొదటిసారిగా, చట్టబద్ధమైన, మంచి క్వాలిటీ ఉన్న సినిమా చూసే అనుభవాన్ని అందిస్తున్నాం" అని చెప్పారు కుటుంబాలు, స్నేహితుల బృందాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారతదేశంలో ఇది మొట్టమొదటి కమర్షియల్ థియేటర్. అంతేకాదు, థియేటర్ లోపల ఆహారంతో పాటు ఆల్కహాల్ అందించడానికి కూడా ఏపీ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ నుంచి లైసెన్స్ పొందడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది ప్రస్తుతం పరిశీలనలో ఉంది. ఈ ప్రాజెక్ట్‌ను నడిపించే వ్యక్తి జి.వి. శ్రీరాజ్. క్యూబ్ సినిమాతో కలిసి కొత్త సినిమాలను ప్రదర్శించే ఈ ప్రాజెక్ట్‌ను ఆయనే ప్రారంభించారు. ఆయనకు బిజినెస్, టెక్నాలజీ, ప్రజా సంబంధాలపై మంచి అవగాహన ఉంది. మాజీ ఎంపీ జి.వి. హర్ష కుమార్ కుమారుడు కావడంతో, ఆయనకు ప్రాంతీయ పరిపాల న, రాజకీయాలపై మంచి పట్టు ఉంది. శ్రీరాజ్ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక కాంగ్రెస్ నాయకుడు, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కూడా పాల్గొన్నారు.శ్రీరాజ్ కంప్యూటర్ సైన్స్‌లో బీ.టెక్, ఇంగ్లాండ్‌లోని లీడ్స్ మెట్రోపాలిటన్ యూనివర్సిటీ నుండి ఎంబీఏ లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ఒ పొలిటికల్ సైన్స్ నుండి ఇంటర్నేషనల్ రిలేషన్స్‌లో డిగ్రీ చేశారు. ఈ ప్రాజెక్ట్ సోషల్ మీడియా లో యూట్యూబర్ అన్విత వ్లాగ్స్ ద్వారా చాలా పాపులర్ అయింది. అన్విత జి.వి. శ్రీరాజ్ భార్య. ఈ థియేటర్లు ప్రకృతి వేదిక కాంప్లెక్స్‌లో భాగంగా ఉన్నాయి. ఇక్కడ ఎ3 ఫుడ్ కోర్ట్, ఒక మంచి స్విమ్మింగ్ పూల్, పెళ్లిళ్లు, పార్టీలు, కార్పొరేట్ ఈవెంట్‌ల కోసం పెద్ద ఇండోర్, అవుట్‌డోర్ హాళ్లు కూడా ఉన్నాయి. ఇప్పుడు మొత్తం 20 సీట్ల థియేటర్‌ను బుక్ చేసుకోవడానికి అవకాశం ఉంది.

# పుస్తకం లాంటిదే మన జీవితం !

తిరుమల, తెలంగాణ దిశ : కొత్త పుస్తకంలో అన్ని పుటలూ ఖాళీగానే ఉంటాయి. ప్రతి పుటా ఓ తెరిచిన పుస్తకమే. ఓ పుటలో పిచ్చి గీతలు గీసినా, లేక స్ఫూర్తినిచ్చే కథనాలు రాసినా అది ఆ పుస్తకంలో భాగం మాత్రమే. దాన్ని వదిలి మరో పుట తిప్పితే మరకలు లేని వర్తమానం స్వాగతం పలుకుతుంది. తెలిసో తెలియకో గత తప్పిదాల అనుభవం రెండో భాగాన్ని అర్థవంతంగా మలచుకోవడానికి ప్రేరణ కావాలి. దీన్ని జీవితానికి అన్వయిస్తే పుస్తకంలోని ప్రతి పుటా మన జీవితంలో ఓరోజు వంటిది. ప్రతి సూర్యోదయం మనకు ఆ రోజు సద్వినియోగమో దుర్వినియోగమో అయ్యేందుకు అవకాశం కల్పిస్తూనే ఉంటుంది. మునుపటి అనుభవంతో భవిష్యత్తుకు మార్గం చూపే వాక్యాలు వర్తమానంలోనే రాసుకోవాలి. ఇదంతా కూడా పాజిటివ్ దృక్పథం అలవర్చుకుంటేనే సాధ్యం అవుతుంది. నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరంలోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగ గ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం. నెగెటివ్ ఎనర్జీతో నిత్యం మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొందగలం.

# డోంట్ వేస్ట్ గోల్డెన్ అవర్





**'గోల్డెన్ అవర్'.. వైద్యపరిభాషలో ఈ పదానికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఎందుకంటే ఇది మనుషుల ప్రాణాలతో ముడిపడిన విలువైన సమయం. ఎవరైనా ఒక వ్యక్తి ఏదైనా ప్రమాదానికి గురైనప్పుడు, గుండెపోటు, కార్డియాక్ అరెస్ట్ లాంటి పరిస్థితులు తలెత్తినప్పుడు ఒక నిర్ణీత సమయంలో సదరు రోగులను దవాఖానకు తరలించి, సరైన చికిత్స అందించే సమయాన్నే వైద్య పరిభాషలో గోల్డన్ అవర్‌గా పరిగణిస్తారు. రోగి కార్డియాక్ అరెస్ట్ లాంటి సమస్యలకు గురై, జీవన్మరణంతో పోరాటం చేస్తున్న సమయంలో ప్రతి సెకనూ అత్యంత విలువైనదే! బాధితులకు అవి నిజంగానే అమృత ఘడియలు అని చెప్పవచ్చు. అసలు ఈ గోల్డెన్ అవర్ అని ఏ సమయాన్ని అంటారు?, ఎలాంటి అనారోగ్య సమస్యలకు లేదా ప్రమాదాలకు ఈ గోల్డెన్ అవర్ వర్తిస్తుంది? ఈ గోల్డెన్ అవర్‌లో ఎలాంటి రోగాలు, ఎలాంటి ప్రమాదాలకు గురైన బాధితులకు చికిత్స అందించవచ్చు? ఏయే చికిత్సలు చేయవచ్చు? తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.**

'జీవితం.. క్షణ భంగురం' అంటారు పెద్దలు. అవును, ఏదైనా ఆపద తలెత్తినప్పుడు ఆ ఒక్క క్షణమే మనిషి ప్రాణాలను నిలబెడుతుంది. ఆ ఒక్క క్షణం ఆలస్యంతోనే%% మనిషి ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి. 'కాస్త ముందుగా తెచ్చి ఉంటే బతికించేవాళ్లం' అని వైద్యులు చెప్పే సన్నివేశాలు ఎన్నో సినిమాల్లో మనం చూశాం. కాలం ఎంత విలువైనదో ఇలాంటి సందర్భాల్లోనే తెలుస్తుంది. అందుకే గోల్డెన్ అవర్‌లో ఒక్క క్షణం కూడా వృథా చేయకూడదు. సత్వర చికిత్స అందించగలిగితే ఒక మనిషి ప్రాణాన్నే కాదు.. ఆ వ్యక్తి కుటుంబాన్ని కాపాడినట్టు అవుతుంది.

సాధారణంగా ధమనిలో ఏర్పడిన అవరోధం కారణంగా గుండె భాగానికి రక్తం ద్వారా ఆక్సిజన్ సరఫరా కానప్పుడు గుండెపోటు సంభవిస్తుంది. ఈ సమయంలో గుండె కొట్టుకుంటుంది కానీ, దాని పనితీరు మందగిస్తుంది. సకాలంలో చికిత్స అందించకపోతే శాశ్వతంగా గుండె కండరాలు దెబ్బతిని పంపింగ్ తగ్గిపోతుంది. దీని వల్ల రక్తపోటు పడిపోయి షాక్‌లోకి వెళ్లి రోగి మృతి చెందే ప్రమాదం ఉంటుంది. అందుకని గుండెపోటు వచ్చిన తొలి గంటలోపు అంటే గోల్డన్ అవర్‌లో సరైన చికిత్స అందించాలి.

కార్డియాక్ అరెస్ట్: గుండెపోటు వచ్చిన తొలి 60 నిమిషాల్లో కార్డియాక్ అరెస్ట్ సంభవించే ప్రమాదం ఎక్కువ. గుండెకు సంబంధించిన విద్యుత్ వ్యవస్థ విఫలమైనప్పుడు కార్డియాక్ అరెస్ట్ సంభవిస్తుంది. దీనివల్ల గుండె పంపింగ్ పూర్తిగా ఆగిపోతుంది. రోగి కుప్పకూలిపోతాడు. శ్వాస ఆగిపోయి, పల్స్ పడిపోతుంది. శరీరానికి రక్తసరఫరా నిలిచిపో యి 10 నిమిషాల్లో బ్రెయిన్ డెడ్ అవుతుంది. ఇది తీవ్రమైన అత్యవస ర సమయం. వెనువెంటనే చికిత్స అందించకపోతే నిమిషాల్లోనే మనిషి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. అందుకని కార్డియాక్ అరెస్ట్‌లో గోల్డెన్ సెకన్లలోనే (అతి శీఘ్రంగా) చికిత్స అవసరం.

అవే అమృత ఘడియలు: ఏదైన ప్రమాదం జరిగినప్పటి నుంచి గంటలోపు సమయాన్ని గోల్డన్ అవర్ అంటారు. ఎందుకంటే రోగి ప్రమాదానికి గురైన వెంటనే గుండె, మెదడు వంటి ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉంటుంది. సెంటర్స్ ఫర్ డిసీజస్ కంట్రోల్ (సీడీసీ) ప్రకారం హఠాత్తుగా జరిగే కార్డియాక్ అరెస్ట్ మరణాలలో సగం మరణాలు దవాఖానకు చేరుకునేలోపే జరుగుతున్నాయి. పలు వైద్య అధ్యయనాల ప్రకారం ఆక్సిజన్ అందనప్పుడు గుండె కండరాలు 80 నుంచి 90 నిమిషాల్లోనే చనిపోతుంటాయి. ఇక ఆరు గంటల తరువాత రోగి కోలుకోలేని విధంగా పరిస్థితి విషమిస్తుంది.

ఈ సందర్భాలలో కీలకం: రోడ్డు ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు, గుండెపోటు లేదా ఛాతీలో నొప్పి, బ్రెయిన్ స్ట్రోక్, ఈ సేవలు అతి ముఖ్యం.. గుండెపోటు వచ్చినప్పటి నుంచి గంట వ్యవధిలోపు సరైన వైద్యం అందించడం ఎంతో కీలకం. ముఖ్యంగా గుండెకు రక్త ప్రవాహాన్ని పునరుద్ధరించి, శాశ్వత నష్టాన్ని నిరోధించే ప్రైమరీ యాంజియోప్లాస్టి వంటి విధానాలు రోగిని రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇక కార్డియాక్ అరెస్ట్‌లో గోల్డెన్ సెకన్‌లోనే స్పందించాల్సి ఉంటుంది. అంటే కార్డియాక్ అరెస్ట్ అయిన వెంటనే సీపీఆర్ లాంటివి చేయాల్సి ఉంటుంది.

సీపీఆర్ కీలక పాత్ర: కార్డియాక్ అరెస్ట్‌కు గురైన వారిలో సీపీఆర్ కీలక పాత్ర పోషిస్తుంది. కార్డియాక్ అరెస్ట్‌తో కుప్పకూలినప్పుడు సీపీఆర్ చేయకపోవడం వల్ల ప్రతి నిమిషానికి 10 శాతం మంది మృత్యువాత పడుతున్నారు. అందుకని ఇలాంటి సందర్భాల్లో రోగికి వెంటనే అంటే నిమిషాల్లోపు సీపీఆర్ చేయాలి.

దీని వల్ల బాధితుడి ప్రాణాలను కాపాడవచ్చు. సీపీఆర్ అంటే ఛాతీ మధ్యలో గట్టిగా, వేగంగా నొకడం లాంటివి చేయాలి. ఆటోమేటెడ్ ఎక్స్‌టర్నల్ డీఫిబ్రిలేటర్ (ఏఈడీ) అందుబాటులో ఉంటే, ఆలస్యం చేయకుం డా ఉపయోగించాలి. రోడ్డు ప్రమాదా లు, అగ్ని ప్రమాదాలు, స్ట్రోక్స్, ఇతర క్లిష్టమైన అనారోగ్యాలను నిర్వహించడంలో కీలకమని గుర్తుంచుకోవాలి.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ప్రవేశాలు

### – జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, తెలంగాణ దిశ :** ప్రస్తుత విద్యా సంవత్సరానికి హైదరాబాద్ లోని బేగంపేట, రామంతా పూర్ పబ్లిక్ స్కూల్ లలో 1వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశంకొరకు జిల్లాలోని ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థులు ఈ నెల 8లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులకు 2 సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థి 2018 జూన్ 1 నుండి 2019 మే 31 మధ్యలో జన్మించి ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేల లోపు ఉండాలని, ధృవీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను గెజిటెడ్ అధికారిచే అటెస్టడ్ చేయించి సాయంత్రం 5 గంటలలోగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. 10 న లాటరీ పద్ధతిలో సీట్ల కేటాయింపు ఉంటుందని, మరిన్ని వివరాలకు పెద్దపెల్లి కలెక్టరేట్ లోని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యాలయం లో సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.


## గ్రామంలో క్షుద్ర పూజలు కలకలం..!

**అశ్వారావుపేట, తెలంగాణ దిశ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లచ్చాపురం గ్రామంలో క్షుద్ర పూజలు కలకలం రేపుతుంది. రాత్రంతా ప్రశాంతంగా ఉన్న గ్రామంలో తెల్లారేసరికి మూడు రోడ్ల కూడలి మధ్యలో క్షుద్ర పూజలు చేసిన వస్తువులు ప్రత్యక్షమయ్యాయి. వాటిని గమనించిన స్థానికులు హడలిపోతున్నారు. నాగ పంచమి రోజున అతీత శక్తుల కోసం క్షుద్ర పూజలు చేసి ఉంటారని కొంతమంది భావిస్తుంటే, ఎవరి మీద అయినా కక్షతోనో లేక ఆధిపత్యం కోసమో ఈ పూజలు జరిగి ఉండొచ్చని మరికొందరు అనుకుంటున్నారు.

ఎటువైపు నుంచిఎవరికి ముప్పు వస్తుందో అని మూఢ నమ్మకాలు ఉన్నవారు భయపడుతుంటే కొందరు యువకులు మూడు రోడ్ల కూడలిలో పెట్టి ఉంచిన క్షుద్ర పూజల వస్తువులను తగలబెట్టేశారు. గతంలో కూడా ఈ ప్రాంతంలో ఇలాంటి ఘటనలు జరగటం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. అధికారులు ఇలాంటి మూఢనమ్మకాలపై అవగాహన కల్పించే కళాజాత కార్యక్రమాలు ఏర్పాటు చేసి గ్రామాల్లో చైతన్యం కలిగించి ఇలాంటి మూఢనమ్మకాల క్షుద్ర పూజలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# కేబినెట్ షఫ్లింగ్ పై ఆశలు

## రెడ్డమ్మకు అవకాశం...



**కడప, తెలంగాణ దిశ :** కూటమి ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ. ఇప్పుడు అందరి నోటా వినిపిస్తున్న మాట. క్యాబినెట్ షఫ్లింగ్ ఎప్పుడో..ఎంతమందిని తప్పించి..మరెంతమంది కొత్తవారిని తీసుకుంటారో తెలియదు కానీ..మంత్రివర్గ విస్తరణ జరిగితే తమకు బెర్త్ పక్కా అంటూ ఊహల్లో తెలియాడుతున్నారు ఆశావహులు. ఉమ్మడి కడప జిల్లా నుంచి ఇద్దరి పేర్లు క్యాబినెట్ రేసులో సౌండ్ రీసౌండ్ చేస్తున్నాయ్. మొదటి ప్రయత్నంలోనే గెలిచి ఫైర్ బ్రాండ్ లీడర్‌గా పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే మాధవిరెడ్డి ఒకరు అయితే..మరొకరేమో పార్టీకి వీర విధేయుడు పుట్టా సుధాకర్‌యాదవ్.చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, కడప అంటే విడిపోయిన నాలుగు జిల్లాలు ఉమ్మడి రెండు జిల్లాలకు కలిపి కొత్తగా ఎమ్మెల్యే అయిన రాయచోటి శాసనసభ్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి మొదటి విడతలో మంత్రివర్గంలోకి తీసుకున్నారు. నాలుగు జిల్లాలకు కలిపి ఒకరే మంత్రిగా ఉండటాన్ని కొంతమంది పెద్దలు పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లడంతో విస్తరణలో మరొకరికి అవకాశం ఇస్తామన్నారని టాక్. దీంతో ఉమ్మడి కడప జిల్లాలో బీసీ సామాజిక వర్గానికి చెందిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేరు మంత్రివర్గ విస్తరణలో ప్రముఖంగా వినిపిస్తోంది. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు టీటీడీ ఛైర్మన్‌గా పనిచేసిన పుట్టా..మైదుకూరు నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని చాలా నియోజకవర్గాల్లోని టీడీపీ నేతలతో సన్నిహిత సంబంధాలున్నాయ్. శ్రీవారి సేవతో పాటు సమాజసేవ చేసి చంద్రబాబుకు నమ్మినబం టుల ఉంటున్నారు. పైగా ఉమ్మడి కడప జిల్లాలో ఒకే ఒక బీసీ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. ఆర్థికంగా, సామాజికంగా సేవా దృక్పథం కలిగిన వ్యక్తి కావడం పుట్టా సుధాకర్ యాదవ్‌కు కలిసి వచ్చే అంశాలు.ఇక మొదటి ప్రయత్నంలోనే కడప ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచి హిస్టరీ క్రియేట్ చేశారు రెడ్డప్ప గారి మాధవి రెడ్డి. మైనార్టీల కంచుకోటైన కడపలో గెలిచి, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విప్ పదవిని కూడా దక్కించుకున్నారు. కడప నగరంలో ఓవైపు అభివృద్ధిపై ఫోకస్ పెట్టడంతో పాటు..ప్రత్యర్థి వైసీపీతో ఢీ అంటే ఢీ అంటుండటం మాధవిరెడ్డికి కలిసొచ్చే అంశాలు. ఆమె ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యే కావడం..జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలు, మిగతా నేతల్లో సీనియర్లు ఎక్కువ. ఇది మాధవి రెడ్డికి కాస్త ఇబ్బందిగా మారొచ్చు. అయినా మంత్రి పదవి రేసులో కడప శివంగిగా పిలవబడే మాధవి రెడ్డి పేరుకూడా బలంగా వినిపిస్తోంది.మాధవిరెడ్డి భర్త కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆర్థికంగా బలవంతుడు కావడంతో పాటు నేరుగా చంద్రబాబు లోకేశ్‌తో టచ్‌లో ఉంటూ పొలిట్ బ్యూరో వ్యవహారాలు చక్కబెడుతుంటారు. మంత్రి పదవి వస్తే జిల్లాపై పట్టు పెంచుకోవడానికి అవకాశం ఉంటుందనే భావనతో భార్యకు మంత్రి పదవి తెచ్చుకోవడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారట.కడప మహానాడు వేదికగా శ్రీనివాస్‌రెడ్డి భావోద్వేగం భార్యకు మంత్రి పదవి కోసమే అంటూ లోకల్ పార్టీలో టాక్. అప్పుడు కుదరలే దు. మహానాడు వేదికగా ఏకంగా సీఎం చంద్రబాబు మాధవిరెడ్డిని పొగడటంతో ఆమెకు బెర్త్ పక్కా అన్న ఊహాగానాలు ఎక్కువయ్యాయి. అయితే మంత్రిగా అవకాశం ఇవ్వాలనుకుంటే బీసీ కోటా లేకపోతే మహిళా కోటా.. ఇలా చూస్తే వీరిద్దరిలో ఒకరికి అవకాశం తప్పనిసరి. ఈ ఈక్వేషన్స్ నేపథ్యంలో మాధవిరెడ్డి, పుట్టా సుధాకర్‌యాదవ్‌లలో ఎవరికి అమాత్య యోగం వరించబోతుందో చూడాలి మరి.

# 30 ఏళ్ల వయస్సులో బర్న్ అవుట్

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** ఆర్థిక ఒత్తిడి, కుటుంబ సంరక్షణ విధులు మరియు కెరీర్ డిమాండ్లు 30 ఏళ్ళలో బర్న్అవుట్ కు కారణమవుతున్నాయి. ఈ 'శాండ్విచ్ జనరేషన్' పెరుగుతున్న ఆత్మహత్య రేటును ఎదుర్కొం టుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు."ఒక వ్యక్తి ఎదుర్కొంటున్న అనేక ఒత్తిళ్లలో డిప్రెషన్ ఒకటి కావచ్చు, కానీ డిప్రెషన్ తో బాధపడని వ్యక్తి కూడా ఆత్మహత్య చేసుకునే అవకాశం ఉంది" అని అన్నారు. " 30 ఏళ్ళ వయస్సులో ఉన్నవారు తీవ్రమైన భావోద్వేగ ఒత్తిడికి గురవుతారు. వారు బహుళ బాధ్యతలను నిర్వహించాల్సి ఉంటుంది. కెరీర్లు, పిల్లలు, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు, ఆర్థిక అవసరాలను నిర్వహించాల్సి ఉంటుంది.పిల్లల పెంపకం, కుటుంబ సంబంధాలు మరియు వృద్ధుల సంరక్షణ 30 ఏళ్ళ వయస్సు వారిలో మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. సమాజ ఆకాంక్షలను చేరుకోవాలనే ఒత్తిడి ఒంటరితనాన్ని పెంచుతుంది. చేరుకోని జీవిత లక్ష్యాల నుండి నిరాశ వైఫల్య భావనలను సృష్టిస్తుందని మానసిక వైద్యుడు డాక్టర్ డేవిడ్ టియో వివరించారు. సోషల్ మీడియాలో ఇతరులతో జీవితాలను పోల్చడం వల్ల ఒత్తిడి పెరుగుతుందని, వెనుకబడిపోయామనే భావన కలుగుతుందని ఆయన అన్నారు.నెరవేరని లక్ష్యాలు, కలలు వైఫల్యం లేదా నిస్సహాయతకు దారితీస్తాయి. అలాగే, ఈ క్లిష్టమైన జీవిత దశలో శారీరక ఆరోగ్య సమస్యలు మరియు కొత్త మానసిక ఆరోగ్య పరిస్థితులు తరచుగా ఉద్భవిస్తాయి. ఈ ఆందోళన భారత్ సహా ప్రపంచదేశాల్లో 30 నుంచి 44 ఏళ్ల మధ్య వయసున్న అందరూ ఎదుర్కొంటున్నారు. భారతీయుల్లో కూడా 30ల వయస్సులో ఉన్నవారు ఆత్మహత్యల ముప్పును ఎదుర్కొంటున్నారని తాజా గణాంకాలు చెబుతున్నాయి. 2022 లో ఆత్మహత్య చేసుకున్నవారిలో 18-30 సంవత్సరాల వయస్సు గలవారు 35% ఉన్నారు. 30-45 సంవత్సరాల వయస్సు గలవారు 32% ఉన్నారు. మొత్తం ఆత్మహత్య మరణాల్లో 67 శాతం ఈ వయసు వారే కావడం గమనార్హంభారతదేశంలో ఆత్మహత్యలు 2021 లో 1,64,033 నుండి 2022 లో 1,70,924 కు పెరిగాయని ఎన్సిఆర్బి డేటా తెలిపింది. జాతీయ సగటుతో పోలిస్తే నగరాల్లో ఆత్మహత్యల రేటు ఎక్కువగా ఉంది. కుటుంబ సమస్యలు (31.7%), అనారోగ్యం (18.4%), వివాహ సమస్యలు (4.8%) ఆత్మహత్యలకు సగానికి పైగా కారణమయ్యాయి. బాధితుల్లో 71.8 శాతం మంది పురుషులు ఉన్నారు. తమిళనాడులో అత్యధిక సామూహిక ఆత్మహత్యలు నమోదు కాగా, ఆ తర్వాత రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ఉన్నాయి.సింగపూర్ లో 2024లో 30-39 ఏళ్ల మధ్య వయసున్న 75 మంది ఆత్మహత్యలు చేసుకోగా, 2023లో 66 మంది ఆత్మహత్య చేసుకున్నారు. ఏ వయసు వారికైనా ఇదే అత్యధికం. ఈ పెద్దలు ప్రత్యేకమైన ఒత్తిళ్లను ఎదుర్కొంటారని నిపుణులు చెబుతున్నారు. వీరికి అస్థిరమైన ఉద్యోగాలు, కుటుంబ సమస్యలు మరియు మానసిక అనారోగ్య సమస్య లు ఉన్నాయి. ఆత్మహత్యలకు సాధారణంగా నిరాశ లేదా డిప్రెషన్ మాత్రమే కారణం కాదని మనస్తత్వ శాస్త్ర నిపుణులు చెబుతున్నారు. డిప్రెషన్ తో పాటు పలు ఇతర కారకాల కలయిక వల్ల ఆత్మహత్య భావన సంభవిస్తుందని భావిస్తున్నారు. "అన్ని ఆత్మహత్యలకు డిప్రెషన్ కారణమని తరచుగా భావిస్తారు, కాని ఆత్మహత్య తరచుగా అనేక అంశాలు మరియు జీవిత పరిస్థితుల పరస్పర చర్య వల్ల సంభవిస్తుం ది" అని నిపుణులు వివరిస్తున్నారు.

## సాయిబాబ ఆలయంలో తులసీదాస జయంతి వేడుకలు

తిరుపతి, తెలంగాణ దిశ : తిరుపతి తిరుచానూరు రోడ్డు, శ్రీనివాస పురములోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయము నందు శ్రీ గోస్వామి తులసీదాసు జయంతి సందర్భంగా 12 గంటలు పాటు జరిగే శ్రీ హనుమాన్ చాలీసా సామూహిక అఖండ పారాయణం భక్తులు, పారాయణ బృందాల సహకారంతో ఘనంగా జరిపినట్లు సాయి మందిర్ ఆలయ వ్యవస్థాపకులు, రిటైర్డ్ ఏఎస్పి గంగరాజు, పారాయణ బృంద నిర్వాహకులు జూపుడి చిరంజివి రావు, రాజారెడ్డి, చెంగళ్ రాయల్ తెలిపారు. పార్వతీ పరమేశ్వరుల ప్రేరణతో శ్రీ రామచరిత మానస్ రచించిన శ్రీ తులసిదాసు గారు సుందరకాండతో సమా నమైన ఫలితములనిచ్చు శ్రీ హనుమాన్ చాలీసాను శ్రీ హనుమాన్ స్వామిని ప్రత్యక్షంగా కీర్తించారని వారు తెలిపారు. అఖండ పారాయణలో సౌందర్యలహరి, సేవా




కుటుంభము, గోవిందుడు అందరివాడే, సర్వస్తోత్రనిధి, శ్రీవారి సేవా గ్రూప్, అలిపిరి పాదాలు బృంద గ్రూపులు పాల్గొనగా, హనుమాన్ చాలీసా మహిళా మండలి, హనుమత్సేవా సమితి వాళ్ళు సహాయ సహకారాలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## చేతిరాత సరిగా లేదని క్యాండిల్‌తో బాలుడి చేయి కాల్చిన టీచర్



ముంబై : చేతిరాత సరిగా లేదనే కారణంతో ఓ టీచర్ ఎనిమిదేళ్ల బాలుడిపట్ల క్రూరంగా ప్రవర్తించింది. క్యాండిల్ వెలిగించి దానిపై బాలుడి కుడి అరిచేయి పెట్టించింది. బాలుడు ఇంట్లో ఆ విషయం చెప్పడంతో.. అతడి పేరెంట్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహారాష్ట్ర రాజధాని ముంబై లోని మలాడ్ ఏరియా లో ఈ దారుణ ఘటన జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. ఈస్ట్ మలాడ్‌లోని జేపీ డెక్స్ బిల్డింగులో రాజశ్రీ రాథోడ్ అనే యువడి ట్యూషన్స్ చెబుతుంటుంది. అదే ఏరియాలకు చెందిన ఎనిమిదేళ్ల బాలుడు మహమ్మద్ హమ్జా ఖాన్ స్థానిక లక్షధామ్ స్కూల్‌లో మూడో తరగతి చదువుతున్నాడు. రోజూ సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటల వరకు రాజశ్రీరాథోడ్ ఇంటికి ట్యూషన్‌కు వెళ్తాడు. ఎప్పటిలాగే సోమవారం రాత్రి కూడా హమ్జా ఖాన్‌ను అతడి సోదరి ట్యూషన్‌కు పంపి వెళ్లింది. అయితే చేతిరాత సరిగా లేదని రాజశ్రీ ఆ బాలుడిపట్ల క్రూరంగా ప్రవర్తించింది. క్యాండిల్ వెలిగించి దానిపై బాలుడి కుడిచేయి పెట్టించింది. మంటలకు తాళలేక బాలుడు గుక్కతిప్పుకోకుండా ఏడవడం మొదలుపెట్టాడు. ఈ క్రమంలో రాత్రి 9 గంటల సమయంలో హమ్జా ఖాన్ బాగా ఏడుస్తున్నాడని, వెంటనే వచ్చి ఇంటికి తీసుకెళ్లాలని టీచర్ రాజశ్రీ రాథోడ్ బాలుడి తండ్రి ముస్తకీన్ ఖాన్‌కు ఫోన్ చేసింది. దాంతో ముస్తకీన్ వచ్చి బాలుడిని ఇంటికి తీసుకెళ్లాడు. అయితే ఇంటికి తీసుకెళ్లిన తర్వాత బాలుడు విషయం చెప్పడంతో అతడి పేరెంట్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## ఒక్క నెలలో విశ్వరూపం! బంగారం, వెండి షాకింగ్ ధరలు




బంగారం, వెండి ధరలు ఒక్క నెలలోనే విశ్వరూపం చూపించాయి. రోజుల వ్యవధిలోనే అమాంతం పెరిగిపోయాయి. భారత్, బ్రెజిల్, రష్యా సహా పలు దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ ఆంక్షలు, ఉక్రెయిన్, గాజా స్ట్రిప్‌లో కొనసాగుతున్న ఘర్షణలతో సహా భౌగోళిక రాజకీయ ఆందోళనల మధ్య రిటైల్, ఫ్యూచర్స్ దేశీయ మార్కెట్లలో గత 30 రోజుల్లో బంగారం ధరలు 10 గ్రాములకు రూ .6,000 పైగా పెరిగాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో శుక్రవారం గోల్డ్ ఫ్యూచర్స్ 10 గ్రాములకు రూ.1,07,740 వద్ద రికార్డు గరిష్టాన్ని తాకింది. ఆగస్టు 5న 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,00,076 నుంచి రూ.6,06,338కు పెరిగినట్లు ఇండియన్ బులియన్ అండ్ జ్యువెల్లర్స్ అసోసియేషన్ (ఐబీజేఏ) తెలిపింది. ఈ వారంలోనే 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,845 పెరగ్గా, ఆగస్టు 18 నుంచి (రూ.99,623) 10 గ్రాములకు రూ.6,715 పెరిగింది. ఈ వారం, వెండి ధర సాపేక్షంగా స్థిరంగా ఉంది. సెప్టెంబర్ 1న రూ .1,22,800 నుండి రూ .370 పెరిగింది.

### టీవీఎస్ అపాచీ.. కొత్త వేరియంట్లు వచ్చాయ్..

ప్రఖ్యాత టీవీఎస్ మోటార్ సంస్థ తన ప్రధాన మోటార్ సైకిల్ టీవీఎస్ అపాచీకి 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, అపాచీ ఆర్టీఆర్ 160, 180, 200, టీవీఎస్ అపాచీ ==310,==310 లైనప్‌లలో లిమిటెడ్-ఎడిషన్ వేరియంట్లను విడుదల చేసింది. లిమిటెడ్ ఎడిషన్ లైనప్‌లో ప్రత్యేకమైన బ్లాక్-షాంపైన్-గోల్డ్ లివరీ, డ్యూయల్ టోన్ అల్లాయ్ వీల్స్, యూఎస్‌బీ చార్జర్, మరెన్నో ఫీచర్లు ఉన్నాయి. ఇప్పటికే ఉన్న టీవీఎస్ అపాచీ ఆర్టీఆర్ 160, 200 లైనప్‌లలో అత్యున్నత స్థానంలో నిలిచే కొత్త 4 వీ వేరియంట్లు, అత్యాధునిక క్లాస్-డి ప్రొజెక్టర్ హెడ్‌ల్యాంప్‌లు, ఎల్ఈడీ డీఆర్ఎన్‌లు, ఆల్-ఎల్ఈడీ లైటింగ్, 5 అంగుళాల కనెక్టెడ్ టీఎఫ్‌టీ క్లస్టర్, ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్, బోల్డ్ కొత్త రంగులు, డైనమిక్ గ్రాఫిక్స్ తదితర అదనపు ఫీచర్లు లభించాయి. ఈ సందర్భంగా టీవీఎస్ మోటార్ కంపెనీ డైరెక్టర్, సీఈవో కె.ఎన్. రాధాకృష్ణన్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా 6.5 మిలియన్ల టీవీఎస్ అపాచీ కమ్యూనిటీకి కృతజ్ఞతలు తెలిపారు.



## సముద్ర మార్గంలో కార్గో తగ్గలేదు..



ట్యుటికోరిన్: భారతీయ ఎగుమతులపై అమెరికా భారీ టారిఫ్‌ల ప్రభావాలపై ఆందోళన నెలకొన్నప్పటికీ.. సముద్ర మార్గంలో సరుకు రవాణా తగ్గలేదని కేంద్ర షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ తెలిపారు. భారతీయ మారిటైమ్ రంగం అసాధారణ స్థాయిలో పురోగమిస్తోందని పేర్కొన్నారు. తమిళనాడులో వీవోసీ పోర్టులో గ్రీన్ హైడ్రోజన్ పైలట్ ప్రాజెక్టు ప్రారంభంతో పాటు ఇతరత్రా పలు కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా మంత్రి ఈ విషయాలు చెప్పారు. ఆగస్టు 27 నుంచి భారత ఎగుమతులపై సుంకాలను అమెరికా 50 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. దీనితో ఎగుమతులపై ప్రభావం పడుతుందనే ఆందోళనల నేపథ్యంలో మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఏప్రిల్%-%జూలై మధ్యకాలంలో అమెరికాకు భారత ఎగుమతులు 22 శాతం పెరిగి 33.53 బిలియన్ డాలర్లకు, దిగుమతులు 12 శాతం పెరిగి 17.41 బిలియన్ డాలర్లకు చేరాయి. ఈ వ్యవధిలో భారత్‌కు అమెరికా అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా నిల్చింది.

### విన్‌ఫాస్ట్ మరో రెండు ఈవీలు

న్యూఢిల్లీ: వియత్నాంనకు చెందిన ఈవీ కార్ల తయారీ సంస్థ విన్‌ఫాస్ట్..దేశీయ మార్కెట్లో పట్టుబిగించడానికి సిద్ధమైంది. ఇప్పటికే పలు వాహనాలను విడుదల చేసిన సంస్థ..తాజాగా మరో రెండు మాడళ్లను పరిచయం చేసింది. వీటిలో మేడ్-ఇన్ ఇండియా ప్రీమియం ఎలక్ట్రిక్ ఎస్‌యూవీలు వీఎఫ్6, వీఎఫ్7 మాడళ్లు ఉండటం విశేషం.




# సముద్ర గర్భంలో కేబుల్స్ కట్: ఇంటర్నెట్ సేవలకు అంతరాయం

ఎర్ర సముద్రంలో.. సముద్రగర్భ కేబుల్స్ తెగిపోవడంతో ఆసియా, మధ్యప్రాచ్య ప్రాంతాలలో ఇంటర్నెట్ సేవలకు ఆదివారం అంతరాయం ఏర్పడింది. దీనికి ప్రధాన కారణమేమిటో స్పష్టంగా వెల్లడికాలేదు. ఇంటర్నెట్ యాక్సెస్‌ను పర్యవేక్షించే గ్లోబల్ వాచ్‌డాగ్ నెట్‌బ్లాక్స్, ఎర్ర సముద్రంలో వరుస సబ్‌సీ కేబుల్ అంతరాయాలు భారతదేశం, పాకిస్తాన్‌తో సహా అనేక దేశాలలో కనెక్టివిటీని దెబ్బతీశాయని నివేదించింది. అయితే సౌదీ అరేబియాలోని జెడ్డా సమీపంలోని ఆగ్నేయాసియా-మిడిల్ ఈస్ట్-వెస్ట్రన్ యూరప్ 4 (ఎస్ఎండబ్ల్యు4), ఇండియా-మిడిల్ ఈస్ట్-వెస్ట్రన్ యూరప్ (ఐఎంఈడబ్ల్యుఈ) కేబుల్ వ్యవస్థలను ప్రభావితం చేసే వైఫల్యాలను ఇది గుర్తించింది. ఎస్ఎండబ్ల్యు4ను.. టాటా గ్రూప్‌లో భాగమైన టాటా కమ్యూనికేషన్స్ నిర్వహిస్తుండగా, ఐఎంఈడబ్ల్యుఈను ఆల్కాటెల్-లూసెంట్ పర్యవేక్షించే కన్సార్టియం నిర్వహిస్తోంది. ఇంటర్నెట్ అంతరాయాల గురించి ఈ రెండు కంపెనీలు స్పందించలేదు. అయితే పాకిస్తాన్ టెలికమ్యూనికేషన్స్




కో. లిమిటెడ్ శనివారం ఒక ప్రకటనలో కోతలను ధృవీకరించింది. యూఏఈలో ప్రభుత్వ యాజమాన్యంలోని డు అండ్ ఎటిసలాట్ నెట్‌వర్క్‌ల వినియోగదారులు కూడా ఇంటర్నెట్ స్పీడ్ గురించి ఫిర్యాదు చేశారు. అయితే సౌదీ అరేబియాలోని అధికారులు దీనిపై స్పందించలేదు.

## ఐపీవోకి మరో రెండు కంపెనీలు



ఇన్సూరెన్స్ టెక్నాలజీ సంస్థ టర్టిల్‌మింట్ ఫిన్‌టెక్ తాజాగా పబ్లిక్ ఇష్యూకి రానుంది. ఇందుకు సంబంధించిన పత్రాలను ప్రీ-ఫైలింగ్ విధానంలో మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించింది. ఐసీఐసీఐ సెక్యూరిటీస్, జెఫ్రీస్ ఇండియా తదితర సంస్థలు ఈ ఇష్యూకి మర్చంట్ బ్యాంకర్లుగా వ్యవహరిస్తున్నాయి. 2015లో ధీరేంద్ర మాహ్యావంశి, ఆనంద్ ప్రభుదేశాయ్ కలిసి టర్టిల్‌మింట్‌ను ప్రారంభించారు. బీమా పాలసీల కొనుగోలు, నిర్వహణ ప్రక్రియను సరళతరం చేసే లక్ష్యంతో కంపెనీ ఏర్పాటైంది. అయిదు లక్షల మంది పైగా అడ్వైజర్లతో సంస్థ దాదాపు 1.6 కోట్ల పాలసీలను విక్రయించింది. ఇందులో అమాన్సా క్యాపిటల్, నెక్సస్ వెంచర్ పార్ట్‌నర్స్ మొదలైన సంస్థలు ఇన్వెస్ట్ చేశాయి. సుప్రీత్ కెమికల్స్ సంస్థ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) ద్వారా రూ. 499 కోట్లు సమీకరించనుంది. ఇందుకోసం మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ దాఖలు చేసింది. ఐపీవో పూర్తిగా తాజా షేర్ల జారీ రూపంలో ఉంటుందని కంపెనీ తెలిపింది. ఇష్యూ ద్వారా సమీకరించిన నిధుల్లో రూ. 310 కోట్లను కొత్త ప్రాజెక్టు ఏర్పాటుకు, మరో రూ. 65 కోట్ల మొత్తాన్ని రుణాలు చెల్లింపునకు సంస్థ వినియోగించుకోనుంది. 2025 మార్చి ఆఖరు నాటికి కంపెనీ మొతత్తం రుణభారం రూ. 200 కోట్లుగా ఉంది. ప్రీ-ఐపీవో ప్లేస్‌మెంట్ ద్వారా సుప్రీత్ కెమికల్స్ రూ. 99 కోట్లు సమీకరించే యోచనలో ఉంది. అలా సమీకరిస్తే తాజా షేర్ల జారీ తగ్గుతుంది. గుజరాత్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న సుప్రీత్ కెమికల్స్ ప్రధానంగా స్పెషాలిటీ కెమికల్ ఇంటర్మీడియట్స్‌ను తయారు చేస్తోంది. టెక్స్‌టైల్స్, ఫార్మా, ఆగ్రో-కెమికల్స్ తదితర పరిశ్రమలకు అవసరమయ్యే ఉత్పత్తులను అందిస్తోంది. 2024లో 1,309 బిలియన్ డాలర్లుగా ఉన్న గ్లోబల్ స్పెషాలిటీ కెమికల్స్ ఇంటర్మీడియట్స్ మార్కెట్ 2029 నాటికి 1,802 బిలియన్ డాలర్లకు చేరుతుందనే అంచనాలు ఉన్నాయి.

## జావా, యెజ్డి బైక్‌ల ధరలు తగ్గింపు..

క్లాసిక్ లెజెండ్స్ (సీఎల్) తమ జావా, యెజ్డి బైక్‌ల కొత్త ధరలను ప్రకటించింది. వీటిలో అడ్వెంచర్, రోడ్‌స్టర్, బాబర్ నుండి స్క్రాంబ్లర్ వరకు ఉన్నాయి. ఇప్పుడివి రూ .2 లక్షల లోపు అందుబాటులో ఉన్నాయి. పర్యావరణానికి పనికిరాదని భావించిన టూ స్ట్రోక్ మోటార్ సైకిల్ ను నిషేధించిన విధాన మార్పు కారణంగా భారతదేశంలో జావా, యెజ్డీ అమ్మకాలను కంపెనీ గతంలో నిలిపివేసింది. అయితే జీఎస్టీ 2.0 సంస్కరణలతో, జావా, యెజ్డీ బైక్‌లు తిరిగి రోడ్లపైకి వస్తాయని కంపెనీ తెలిపింది. 350 సీసీ లోపు మోటార్ సైకిళ్లపై జీఎస్టీని తగ్గించి 18 శాతం పరిధిలోకి తీసురావడాన్ని స్వాగతిస్తున్నట్లు జావా యెజ్డీ మోటార్ సైకిల్స్ సహ వ్యవస్థాపకుడు అనుపమ్ తరేజా చెప్పారు.- 42 మోడల్ పాత ధర రూ.1,72,942 కాగా కొత్త ధర రూ.1,59,431 తగ్గింపు రూ.13,511- జావా 350 పాత ధర రూ.1,98,950, కొత్త ధర



రూ.1, 83,407, తగ్గింపు రూ.15,543- 42 బాబర్ పాత ధర రూ.2,09,500, కొత్త ధర రూ.1,93,133, తగ్గింపు రూ.16,367- 42 బాబర్ (ఇంకొక వేరియంట్) పాత ధర రూ.2,10,142, కొత్త ధర రూ.1,93,725, తగ్గింపు రూ.16,417- పెరక్ పాత ధర రూ.2,16,705, కొత్త ధర రూ.1,99,775, తగ్గింపు రూ.16,930

## కోఆపరేటివ్ రంగం పటిష్టం..

న్యూఢిల్లీ: జీఎస్టీ రేట్ల తగ్గింపుతో దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా డెయిరీ రైతులకు ప్రయోజనం చేకూరుతుందని, కోఆపరేటివ్ రంగం బలోపేతం అవుతుందని కేంద్ర సహకార శాఖ వెల్లడించింది. పాల ఉత్పత్తులు, ఆహార ప్రాసెసింగ్ ఉత్పత్తులు, వ్యవసాయ యంత్రాలు, ఎరువులు, బయో%-%పెస్టిసైడ్లు, రవాణా వాహనాలపై పన్ను తగ్గింపుల వల్ల రైతులు, కోఆపరేటివ్ సంస్థలు, గ్రామీణ వ్యాపారాలు నేరుగా లాభపడనున్నాయి. ఈ నిర్ణయాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయని నిపుణులు విశ్లేస్తున్నారు. సంస్కరణల్లో భాగంగా పాలు, పనీర్‌పై జీఎస్టీని పూర్తిగా మినహాయించగా, వెన్న, నెయ్యిలపై పన్ను 12% నుంచి 5%కి తగ్గుతుంది. పాల డబ్బాల (ఇనుము, స్టీల్, అల్యూమినియం) పైన కూడా పన్ను తగ్గింపుతో పాల ఉత్పత్తుల ధరలు తగ్గుతాయి. దీని వలన డెయిరీ రైతులకు ఆదాయం పెరుగుతుందని, గ్రామీణ మహిళా స్వయంసహాయక సంఘాలకు ఇది పెద్ద ఊరట అవుతుందని నిపుణులు తెలిపారు. మొత్తం మీద, ఈ పన్ను తగ్గింపులు కోట్లాది గృహాలకు చౌకైన ఆహార ఉత్పత్తులు అందించడంతోపాటు, రైతుల ఆదాయాన్ని పెంచి, గ్రామీణ వ్యాపారాలు మరింత బలోపేతం కావడానికి దోహదం చేయగలవని పేర్కొన్నారు. 'నెక్స్ట్‌జెన్ జీఎస్టీ సంస్కరణల'ను డెయిరీ కోఆపరేటివ్ రంగం స్వాగతించింది. అమూల్ వంటి ప్రముఖ కోఆపరేటివ్ బ్రాండ్లు దీనిని రైతు%-%గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కీలక అడుగుగా అభివర్ణించాయి. ఆహార ప్రాసెసింగ్‌కి ఊతం: చీజ్, నమ్‌కీన్‌లు, పాస్తా, జామ్, జెల్లీ, ఫ్రూట్ జ్యూస్ డ్రింక్స్, భుజియా వంటి ఉత్పత్తులపై జీఎస్టీ 5 శాతానికి పరిమితం కానుంది. చాక్లెట్స్, కార్న్‌ఫ్లేక్స్, ఐస్‌క్రీమ్, బిస్కెట్లు, కాఫీ వంటి ఉత్పత్తులపై పన్ను 18% నుంచి 5%కు తగ్గించడం వల్ల ప్రజలపై భారం తగ్గనుంది. దీంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ పెరిగి,




ఆహార ప్రాసెసింగ్ రంగం పుంజుకునే అవకాశం ఉంది. రైతులకు ఉపశమనం: 1800 సీసీ లోపు ట్రాక్టర్లు, వాటి విడి భాగాలపై జీఎస్టీని 5 శాతానికి తగ్గించడం, అలాగే ఎరువుల తయారీలో వాడే అమోనియా, సల్ఫ్యూరిక్ యాసిడ్, నైట్రిక్ యాసిడ్‌పై పన్ను 18% నుంచి 5 శాతానికి తగ్గించడం వంటి అంశాలు రైతులకు ప్రయోజనం చేకూర్చనున్నాయి. 12 రకాల బయో%-%పెస్టిసైడ్లు, మైక్రోన్యూట్రియెంట్లపై పన్ను తగ్గింపుతో సేంద్రియ వ్యవసాయానికి ఊతం లభిస్తుంది. ట్రక్కులు, డెలివరీ వ్యాన్లపై పన్ను 28% నుంచి 18%కి తగ్గించడంతో రవాణాకు సంబంధించి వాహనాలపరమైన భారం గణనీయంగా తగ్గనుంది. రైతుల ఉత్పత్తులు మార్కెట్లకు తక్కువ ఖర్చుతో చేరి, ఎగుమతుల పోటీ సామర్థ్యం పెరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. గూడ్స్ క్యారేజ్ వాహనాల థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్‌పై పన్ను తగ్గించడం మరో ముఖ్యమైన నిర్ణయమని విశ్లేషకులు తెలిపారు.

## కార్ల ధరల తగ్గింపు షురూ...

ముంబై: జీఎస్టీ క్రమబద్ధీకరణ ప్రయోజనాన్ని కస్టమర్లకు అందించేందుకు ఆటో కంపెనీలు సిద్ధమయ్యాయి. అందులో భాగంగా తమ వాహన ధరలను గణనీయంగా తగ్గిస్తున్నాయి. పండుగ సీజన్ అమ్మకాలు పెంచుకునే లక్ష్యంలో భాగంగా మారుతీ సుజుకీ, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, రెనో ఇండియా, టయోటా కిర్లోస్కర్ ఇండియా, వాహన ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. ఇప్పటికే టాటా మోటార్స్ తమ ప్యాసింజర్ వాహన ధరల్ని కనీసం రూ. 75 వేల నుంచి గరిష్టంగా రూ. 1.45 లక్షల వరకు తగ్గిస్తామని తెలిపింది. మరో వైపు సవరించిన జీఎస్టీ రేట్లకు అనుగుణంగా కార్ల ధరలను తగ్గించేందుకు కసరత్తు చేస్తున్నట్లు మారుతీ సుజుకీ ఇండియా చైర్మన్ ఆర్ సీ.భార్గవ చెప్పారు. మ్నొత్తానికి ఈ పండుగ సీజన్‌లో వాహన విక్రయాలు దుమ్ముదులిపేస్తాయని ఆటో పరిశ్రమ నిపుణులు అంచనా వేస్తున్నారు. మహీంద్రా అండ్ మహీంద్రా: ఎక్స్‌యూవీ3ఎక్స్‌ఓ డీజిల్ మోడల్‌పై రూ.1.56 లక్షల వరకు, స్కార్పియో ఎన్ ధర రూ.1.45 లక్షలు వరకూ తగ్గించింది. ఎక్స్‌యూవీ700పై రూ.1.43 లక్ష,లు, ఎక్స్‌యూవీ3ఎక్స్‌ఓ పెట్రోల్ మోడల్‌పై రూ.1.40 లక్షల వరకు, థార్ 2డబ్ల్యూడీ (డీజిల్) వేరియంట్ రూ.1.35 లక్షల వరకు, థార్ 4డబ్ల్యూడీ డీజిల్ కార్లపై రూ.1.01 లక్షల వరకు, స్కార్పియో క్లాసిక్ రూ.1.01 లక్షల వరకు థార్ రోక్స్ పై రూ.1.33 లక్షల వరకు తగ్గింపు ప్రకటించింది. బొలెరో/నియోపై రూ.1.27 లక్షలు తగ్గించింది. జీఎస్టీ కొత్త రేట్లు సెప్టెంబర్



22, 2025 నుండి అమల్లోకి రావాల్సి ఉంది. కానీ మహీంద్రా మాత్రం తక్షణమే వినియోగదారులకు లాభం చేకూర్చాలని నిర్ణయించింది. కంపెనీ చైర్మన్ ఆనంద్ మహీంద్రా తన సోషల్ మీడియా సందేశంలో, "అందరూ సెప్టెంబర్ 22 కోసం ఎదురుచూస్తున్నారు.

కానీ మేము ఇప్పుడే జీఎస్టీ ప్రయోజనాలను అందిస్తున్నాం. రెనో ఇండియా సైతం: తన మోడళ్లపై తగ్గింపులను జీఎస్టీ క్రమబద్ధీకరణకు అనుగుణంగా ప్రకటించింది. మోడళ్ల వారీగా తగ్గిన రెనో రేట్లను పరిశీలిస్తే.. ఎంట్రీ లెవల్ క్విడ్ మోడల్ ధర రూ.55,095 తగ్గింది. ట్రైబర్ మోడల్ రూ.80,195 వరకు చౌకగా మారుతుంది. కైగర్ మోడల్ రూ.96,395 వరకు ధర తగ్గింపుతో అందుబాటులోకి వస్తోంది. తగ్గింపు ధరలు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వస్తాయని కంపెనీ పేర్కొంది.

## భారత్‌లో చిన్న ఈవీ కార్లను తీసుకొస్తాం: ఫోక్స్‌వ్యాగన్ సీఈఓ



భారత్ మార్కెట్లో సరసమైన, చిన్న ఎలక్ట్రిక్ కార్లకు మంచి భవిష్యత్తు ఉంటుందని భావిస్తున్నామని ప్రముఖ కార్ల తయారీ కంపెనీ ఫోక్స్‌వ్యాగన్ అభిప్రాయపడింది. మెరుగైన వ్యూహంతోవాహనాలను తీసుకొచ్చేందుకు భాగస్వాములతో చర్చిస్తున్నామని కంపెనీ సీఈఓ ఆలివర్ బ్లూమ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. మాట్లాడిన ఆయన.. ఇటీవల ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలతో ఇప్పటికే ప్రపంలో మూడో అతిపెద్ద వాహన మార్కెట్‌గా ఉన్న భారత్, మరింత ఆకర్షణీయంగా మారుతుంది. ఎలక్ట్రిక్ చిన్న కార్ల విభాగంలో 'ఐడీ క్రాస్ కాన్సెప్ట్ కింద కంపెనీ స్కోడా కాంపాక్ట్ ఎస్‌యూవీ మోడల్ ఎపిక్‌తో పాటు, పోలో, కుప్రా కార్లను తీసుకురానుంది. ఎలక్ట్రిక్ అర్బన్‌కార్ ఫ్యామిలీ కింద సరసమైన ధరలో వివిధ బ్రాండ్లలో ఎంట్రీ లెవల్ ఎలక్ట్రిక్ కార్లపైనా పనిచేస్తున్నామని ఆయన వివరించారు. ఈ సందర్భంగానే ఆయన భారత మార్కెట్‌పై ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ మార్కెట్ కోసం చిన్న ఈవీ కార్లను తీసుకొస్తామని తెలిపారు. అయితే, ప్రీమియం, లగ్జరీ కార్ల విభాగంలోనూ అవకాశాలను వదులుకోమని స్పష్టం చేశారు.


### (ఎఫ్‌పీఐ) వెళ్లిపోతున్న విదేశీ నిధులు

భారతీయ స్టాక్ మార్కెట్లలో గత కొంతకాలంగా ప్రతికూల సెంటిమెంట్ కొనసాగుతోంది. ఫలితంగా మన మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు భారీగా నిధులను వెనక్కి తీసుకెళ్తున్నారు. డిపాజిటరీ డేటా ప్రకారం, సెప్టెం బర్ మొదటి వారంలో ఇప్పటివరకు విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు(ఎఫ్‌పీఐ) రూ. 12,257 కోట్ల విలువైన నిధులను ఉపసంహరించుకున్నారు. ఇందుకు ప్రధానంగా భారత్‌పై అమెరికా విధిస్తున్న సుంకాలు, డాలర్ మారకం బలంగా ఉండటం, కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ పరిణామాలు కారణాలుగా ఉన్నాయి. గత నెలలో ఎఫ్‌పీఐలు రూ. 34,990 కోట్లను, అంతకుముందు జూలైలో రూ. 17,700 కోట్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 2025లో ఇప్పటివరకు మొత్తం రూ. 1.43 లక్షల కోట్ల విదేశీ నిధులు మన ఈక్విటీల నుంచి వెళ్లాయని డిపాజిటరీ డేటా పేర్కొంది. రానున్న వారంలోనూ అమెరికా ఫెడ్ రేట్ల కోతపై వస్తున్న ఊహాగానలు, అమెరికా లేబర్ డేటా, ఆర్‌బీఐ రేట్లను తగ్గిస్తుందనే అంచనాలు, భారత రూపాయి మారకం వంటి అంశాలు ఎఫ్‌పీఐల నిధుల ఉపసంహరణపై ప్రభావితం చూపుతాయని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.



## బీమా లాభం అంతంతే!

హైదరాబాద్: ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై ఇప్పటివరకూ ఉన్న 18 శాతం వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)ను మినహాయిస్తూ జీఎస్టీ పాలక మండలి కీలక నిర్ణయం తీసుకోగా ఇది చారిత్రాత్మకమని కేంద్రంలోని మోదీ సర్కారు ప్రచారం చేసుకొంటున్నది. కానీ, తాజా నిర్ణయంతో బీమా పాలసీలు కొనే కోట్లాదిమందికి దక్కే ప్రయోజనం అంతంతేనని తెలుస్తున్నది. బీమాపై జీఎస్టీని పూర్తిగా తొలగించినప్పటికీ పాలసీదారులకు ఆ స్థాయిలో ప్రయోజనం చేకూరబోదని పరిశ్రమ వర్గాలే చెప్తున్నాయి మరి. ఈ క్రమంలోనే బీమా బేస్ టారిఫ్ రేట్లు 3 నుంచి 5 శాతం పెరగవచ్చని హెచ్చరిస్తున్నారు. దీంతో ఇప్పుడు దీనిపై పెద్ద ఎత్తునే చర్చ జరుగుతున్నది. లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలపై ఇప్పటివరకూ 18 శాతం జీఎస్టీ అమల్లో ఉండేది. దీనిని ప్రస్తుతం పూర్తిగా మినహాయించారు. అంటే జీఎస్టీ సున్నా శాతానికి చేరిందన్నమాట. ఈ నెల 22వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానున్నది. తాజా నిర్ణయంతో బీమా పాలసీలు చవగ్గా అందుబాటులోకి వస్తాయని.. మరింత మంది సామాన్యులు పాలసీలు తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తారని.. ఇది వారిపై ఆర్థిక భారం తగ్గిస్తుందని కేంద్రంలోని పెద్దలు చెప్తున్నారు. అయితే బీమాపై జీఎస్టీని జీరోకి చేర్చినంత మాత్రాన పూర్తిగా ఈ ప్రయోజనాలు పాలసీదారులకు అందుతాయని చెప్పలేమని బీమా, ఆర్థిక రంగా నిపుణులు చెప్తున్నారు. కంపెనీలకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) ప్రయోజనాలు అందకపోవడమే దీనికి కారణమని విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం బీమా కంపెనీలు పాలసీలను అమ్మేటప్పుడే కొనుగోలుదారుల నుంచి 18 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్నాయి. అలాగే ఈ సంస్థలు తాము పెట్టుకున్న కార్యాలయాలకు చెల్లిస్తున్న అద్దెకు,ఏజెంట్లకు ఇస్తున్న కమీషన్లకు, మార్కెటింగ్ తదితర కార్యకలాపాలకుగాను అన్ని దశల్లో ప్రభుత్వానికి జీఎస్టీని చెల్లిస్తూపోతున్నాయి. చివరకు ఈ మొత్తాన్ని పాలసీ అమ్మకాల ద్వారా వచ్చే జీఎస్టీ ఆదాయంలో మినహాయించుకొని మిగిలిన దాన్నే సర్కారుకు చెల్లిస్తున్నాయి. ఈ సర్దుబాటు సౌకర్యమే ఐటీసీ. జీఎస్టీ ఎత్తివేతతో ఐటీసీ క్లెయిములకు ఆస్కారమే లేకుండా పోతున్నది. దీంతో తమ వ్యాపార కార్యకలాపాలకు చేసే చెల్లింపుల భారం ఇకపై కంపెనీలపైనే పడబోతున్నది. అందుకే ఈ భారాన్ని పాలసీదారులపైనే కంపెనీలు వేసే వీలుందని ఇండస్ట్రీ విశ్లేషకులు చెప్తున్నారు. ఇదే జరిగితే పాలసీల బేస్ ప్రీమియం ధరలు 3 నుంచి 5 శాతం పెరగవచ్చని అంటున్నారు. కాబట్టి పాలసీదారులు చెల్లించే మొత్తాలు తగ్గినా.. ప్రీమియంపై జీఎస్టీ ఎత్తివేత పూర్తి ప్రయోజనం మాత్రం అందకపోవచ్చునే పేర్కొంటున్నారు.



# సినిమా..

## ఆలియా, దీపికా లిస్ట్ లోకి
# కియారా కూడా..!

అమ్మతనం లైఫ్ మొత్తాన్ని మార్చేస్తుంది. అప్పటివరకు ఒకలా ఉంటే ఓ బిడ్డకు జన్మనిచ్చి తల్లిగా మారాక తమ జీవితం మొత్తం మారిపోతుంది. ప్రతీ విషయాన్ని చాలా క్షుణ్ణంగా ఆలోచించి, ఎంతో జాగ్రత్తలుగా నిర్ణయాలు తీసుకుంటూ ఉంటారు. సెలబ్రిటీలు కూడా అందుకు అతీతులు కాదు. ఈ విషయాన్ని ఇప్పటికే పలువురు స్టార్ హీరోయిన్లు బహిరంగంగా వెల్లడించిన విషయం తెలిసిందే. కూతురు పుట్టాక చాలా మార్పులొచ్చాయని ఆలియా భట్ చెప్తే, కూతురు పుట్టిందనే కారణంతో పర్సనల్ లైఫ్ కు మరింత టైమ్ కేటాయించాలని దీపికా పదుకొణె ఆలోచించి, తన కూతురు కోసం సినిమాల ఎంపిక విషయంలో కూడా ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఆ లిస్ట్ లోకి బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ కూడా వచ్చింది. మాకొద్దు బాబోయ్ కియారా అద్వానీ- సిద్ధార్థ్ మల్హోత్రా జులైలో ఓ ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం మదర్‌హుడ్ ను ఎంజాయ్ చేస్తున్న కియారా కూతురు పుట్టాక తన జీవితమే మారిపోయినట్టు రీసెంట్ గా ఓ పోస్ట్ చేశారు. కూతురితో ఎంతో విలువైన సమయాన్ని గడుపుతున్న కియారా తన కూతురి గురించి చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. నేను నీ డైపర్లు మారుస్తున్నాను. నువ్వేమో నా ప్రపంచాన్నే మార్చేశావ్.. ఈ డీల్ చాలా బావుందంటూ ఓ కొటేషన్ ఉన్న ఫోటోని తన ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేయడమే కాకుండా హ్యాండ్స్ తో హార్ట్ సింబల్, కళ్లలో నీళ్లు తిరిగే ఎమోజీలను షేర్ చేశారు. షేర్షా సినిమా టైమ్ లో బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాతో ఏర్పడిన పరిచయం ఆ తర్వాత ప్రేమగా మారగా 2023లో వీరిద్దరూ పెళ్లితో ఒక్కటయ్యారు. పెళ్లైన రెండేళ్లకి రీసెంట్ గా వారికి ఓ పాప పుట్టింది. సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం కూతురితో బిజీగా ఉన్న కియారా నటించిన వార్2 సినిమా ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ సినిమాలో హృతిక్ కు జోడీగా కియారా నటించారు. దీంతో పాటూ యష్ హీరోగా తెరకెక్కుతున్న టాక్సిక్ సినిమాలో కూడా కియారా నటిస్తున్నారు. సిద్ధార్థ్ మల్హోత్రా నటించిన పరమ్ సుందరి ఆగస్ట్ 29న రిలీజ్ కానుంది.



# పవన్ సినిమాలో రాశీ ఖన్నా..



టాలీవుడ్‌లో దశాబ్దకాలంగా తనదైన ముద్ర వేసుకున్న కథానాయిక రాశీ ఖన్నాకు ఎట్టకేలకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన నటించే అవకాశం దక్కించుకుంది. హరీష్ శంకర్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. ఈ సినిమాలో ఇప్పటికే శ్రీలీల కథానాయికగా నటిస్తుండగా.. మరో కథానాయికగా రాశీ ఖన్నా ఎంపికైనట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సినిమాలో శ్లోక అనే పాత్రలో కనిపించబోతుంది రాశీ. ఈ సందర్భంగా రాశీ ఫొటోను చిత్రయూనిట్ పంచుకుంది. మరోవైపు ఇప్పటికే రాశీ షూటింగ్ సెట్‌లో అడుగు పెట్టి, పవన్ కళ్యాణ్‌తో కలిసి కీలక సన్నివేశాల్లో పాల్గొంటున్నారని సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత పవన్ కళ్యాణ్–హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో 'ఉస్తాద్ భగత్ సింగ్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో..

టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో పెద్ది సినిమా చేస్తున్నాడని తెలిసిందే. పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. కాగా పెద్ది సెట్స్‌పై ఉండగానే రాంచరణ్ నయా ప్లాన్‌కు సంబంధించిన న్యూస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. ఇంతకీ విషయమేంటంటే రాంచరణ్ ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా ప్లాన్ చేసుకున్నాడట. ఇందులో భాగంగానే కేజీఎఫ్, సలార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో సినిమా చేసే అవకాశాలున్నాయని వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ లాంచ్ కంటే ముందు రాంచరణ్ చేతిలో చాలా సమయం ఉండనుండగా.. ఈ టైంలో పలువురు పాపులర్ డైరెక్టర్లతో కథా చర్చలు జరుపాలని నిర్ణయించుకున్నాడని ఫిలింనగర్ సర్కిల్‌లో న్యూస్ ఒకటి టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. అన్నీ అనుకున్నట్టు కుదిరితే రాంచరణ్ మరికొన్ని రోజుల్లో తన కొత్త ప్రాజెక్ట్‌పై ప్రకటన కూడా చేయబోతున్నాడని జోరుగా టాక్ నడుస్తోంది. రాంచరణ్ నటిస్తోన్న పెద్ది మార్చి 27న 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీ విడుదలకు ముందే కొత్త సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేయాలనుకుంటున్నాడట రాంచరణ్. మరి ఇదే నిజమైతే రాంచరణ్ పెద్ది సినిమా అప్‌డేట్స్‌తోపాటు రానున్న రోజుల్లో కొత్త సినిమాలకు సంబంధించిన విషయాలను కూడా షేర్ చేసుకోబోతున్నాడన్నమాట. ఇక రాంచరణ్ అభిమానులకు పండగేనన్నమాట. రాంచరణ్ రంగస్థలం తర్వాత సుకుమార్‌తో మరో సినిమాకు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే.




# ఓజిలో ఆ యాంగిల్ కూడా ఉందా..?



ఎంతో కసి మీదున్న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఆకలిని హరి హర వీరమల్లు సినిమా తీర్చలేకపోయింది. రెండేళ్ల తర్వాత పవన్ ను స్క్రీన్ పై చూశామనే తృప్తిని తప్పించి, ఫ్యాన్స్ పవన్ ను చూడాలనుకుంటున్న విధంగా ఆ సినిమాలో చూపించలేకపోయారు. దీంతో పవన్ ఫ్యాన్స్ ఆశలన్నీ ఓజిపైనే ఉన్నాయి. ఓజిలో తాము కోరుకున్నవన్నీ దొరుకుతాయని పవర్ స్టార్ ఫ్యాన్స్ చాలా బలంగా నమ్ముతున్నారు. ఓజీపై భారీ అంచనాలు సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఓజిపై డే1 నుంచే భారీ అంచనాలున్నాయి. పవనే కాదు, ఆ సినిమాకు సంబంధించిన ఎవరు ఎక్కడ కనిపించినా సమయం, సందర్భంతో పన్లేకుండా పవన్ ఫ్యాన్స్ ఓజి పేరుని జపిస్తూనే వస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ పూర్తి కాగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ లో చిత్ర యూనిట్ బిజీగా ఉంది. ఫస్ట్ సాంగ్ కు మంచి రెస్పాన్స్ రీసెంట్ గా ఈ సినిమా నుంచి ఫైర్ స్టార్మ్ అంటూ సాగే ఫస్ట్ లిరికల్ ను మేకర్స్ రివీల్ చేయగా ఆ సాంగ్ కు ఫ్యాన్స్ నుంచి విపరీతమైన రెస్పాన్స్ వస్తోంది. చాలా ఏళ్లుగా పవన్ ను ఫ్యాన్స్ ఎలాగైతే చూడాలని ఆశపడ్డారో, ఈ సినిమాలో సుజిత్ అలానే చూపించారని ఫస్ట్ సాంగ్ తోనే క్లారిటీ వచ్చేసింది. తమన్ కంపోజిషన్ లో వచ్చిన ఈ సాంగ్ లో పవన్ ఎంతో స్టైలిష్ గా కనిపించారు. సాంగ్ లో పవన్ లుక్స్ కూడా స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచాయి. త్వరలోనే ఓజి సెకండ్ సాంగ్ ముంబై బేస్డ్ మాఫియా డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 25న రిలీజ్ కానున్న విషయం తెలిసిందే. ఆల్రెడీ ఫస్ట్ సాంగ్ తో మంచి రెస్పాన్స్ ను అందుకున్న ఓజి చిత్ర యూనిట్, ఇప్పుడు ఓజి నుంచి సెకండ్ సాంగ్ ను రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఓజి నుంచి తర్వాత వచ్చే సాంగ్ రొమాంటిక్ మెలోడీ సాంగ్ అని, ఆ పాటను లెజెండరీ సింగర్ చిత్ర ఆలపించారని తెలుస్తోంది. త్వరలోనే మేకర్స్ ఆ సాంగ్ ను రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ఇప్పటివరకు ఓజిను కేవలం ముంబై బేస్డ్ మాఫియా డ్రామాగానే అనుకుంటున్న టైమ్ లో మెలోడీని రిలీజ్ చేసి ఓజిలోని మరో యాంగిల్ ను చూపించాలని మేకర్స్ భావిస్తున్నారట. ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా నటిస్తోన్న ఈ సినిమాలో ఇమ్రాన్ హష్మీ నెగిటివ్ రోల్ లో కనిపించనున్నారు.

# రష్మిక మరో బిగ్ స్టెప్..



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న కెరీర్ లో ఇప్పుడు ఓ రేంజ్ లో దూసుకుపోతుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. వరుస సినిమాల్లో నటిస్తున్న అమ్మడు.. అదే సమయంలో హిట్స్ కూడా అలాగే అందుకుంటోంది. బ్లాక్ బస్టర్ సినిమాలతో అందరినీ మెప్పిస్తున్న రష్మిక.. మరిన్ని సినిమాల్లో ఛాన్స్ లు సొంతం చేసుకుని సత్తా చాటుతోంది. మొత్తానికి మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా బిజీగా ఉన్న ఆమె.. షూటింగ్స్ తో తీరిక లేకుండా గడుపుతుందనే చెప్పాలి. ఇప్పుడు సౌత్ టు నార్త్.. అనేక ఆఫర్స్ ఆమె చేతిలోనే ఉన్నాయి. అలా తక్కువ టైమ్ లో ఎక్కువ డబ్బులు సంపాదిస్తున్నట్లే ఉంది. అదే సమయంలో ఇప్పుడు రష్మిక మందన్న వ్యాపార రంగంలోకి అడుగుపెట్టింది. ఆ విషయాన్ని ఆమెనే చెబుతూ పోస్ట్ చేసిన వీడియోస్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తొలుత ఓ వీడియో షేర్ చేస్తూ.. "నేను చివరకు దీన్ని రికార్డ్ చేస్తున్నానని నేను నమ్మలేకపోతున్నాను. మీకు ఇప్పటికే తెలిసినట్లుగా, నేను నా హృదయానికి చాలా దగ్గరగా ఉన్న దానిపై పని చేస్తున్నాను" అంటూ చెప్పుకొచ్చింది. "మీరు దానిని అనుభవిస్తారని నేను ఆశిస్తున్నాను, మీరు దానినిఇష్టపడతారని నేను ఆశిస్తున్నాను.దానినిమీతో పంచుకోవడానికి వేచి ఉండలేను. చాలా చాలా చాలా ఉత్సాహంగా ఉన్నాను. ఆందోళనగా ఉన్నాను. కృతజ్ఞతతో ఉన్నాను" అని చెప్పిన రష్మిక.. ఆ తర్వాత తన తల్లితో జరిగిన సంభాషణ వీడియోను పోస్ట్ చేసింది. అందులో రష్మిక "నేను ఇప్పుడు చాలాముఖ్యమైన షూట్‌కువెళ్తున్నాను. మీరు చెప్పిన వ్యాపారాన్ని నేను ప్రారంభిస్తాను" అని తల్లితో చెప్పగా.. ఆమె బెస్ట్ విషెస్ చెబుతారు. అయితే రష్మిక ఏ బిజినెస్ స్టార్ట్ చేయనుందో వెల్లడించలేదు. ప్రస్తుతం ఆమెకు సోషల్ మీడియాలో బెస్ట్ విషెస్ వెల్లువెత్తుతున్నాయి. బిజినెస్ లో కూడా సక్సెస్ అవ్వాలని అంతా కోరుకుంటున్నారు. కాగా, ఇప్పటికే అనేక మంది స్టార్ హీరోయిన్స్..సొంత ఫ్యాషన్ బ్రాండ్‌ను స్టార్ట్ చేసిన విషయం తెలిసిందే. తమ బిజినెస్ తో రాణిస్తున్నారు. ఇప్పుడు రష్మిక కూడా వారి బాటలోనే వెళ్తున్నారని తెలుస్తోంది. ఆ విషయాన్నే అనౌన్స్ చేయనున్నారని సమాచారం. మరి చూడాలి రష్మిక ఏ బిజినెస్ స్టార్ చేస్తారో..

## కొత్తగా తల్లి అయిన వారికి తక్కువ పని
# గంటలుండాలి : విద్యాబాలన్



సినీ పరిశ్రమలో పని గంటలపై జరుగుతున్న చర్చ ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రముఖ నటి విద్యాబాలన్ ఈ అంశంపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ముఖ్యంగా.. ఇటీవల నటి దీపికా పదుకొనే, దర్శకుడు సందీప్ రెడ్డి వంగాల మధ్య 'స్పిరిట్' సినిమా విషయంలో తలెత్తిన వివాదం నేపథ్యంలో, విద్యాబాలన్ చేసిన వ్యాఖ్యలు మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. తాజాగా 'ది హాలీవుడ్ రిపోర్టర్ఇండియా'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో విద్యాబా లన్ మాట్లాడుతూ.. పరిశ్రమలో కొత్తగా తల్లి అయిన హీరోయి న్‌లకు లేదా ఇతర రంగాలలో చేసే ఆడవారికి సౌకర్యవంతమై న, తక్కువ పని గంటలు ఉండాల్సిన అవసరం ఎంతో ఉంది. దీని వలన తల్లి బిడ్డతో గడపడంతో పాటు తనను తాను మేనేజ్ చేసుకుంటుందని విద్యా చెప్పుకొచ్చింది. అలాగే ఇటీవల పరిశ్రమలో తక్కువ పనిగంటలు. అనుకూలమైన వర్కింగ్ అవర్స్ కావాలని కోరుతున్నారు. ఇది కూడా సరైనదే అని అను కుంటున్నాను.అయితే నా విషయంలో నేను చేసే సినిమాలకు, ఎనిమిది గంటలు మాత్రమే షూట్ చేయలేము. నేను ఇప్పుడు తల్లిని కాదు కాబట్టి, నాకు 12 గంటల షిఫ్ట్ చేయడానికి అభ్యంతరం లేదు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215